# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,213 | పేజీలు -12 | సోమవారం -01 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,







## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక కీలక శక్తి అని కొనియాడిన అమెరికా




- సింగపూర్‌లోని షాంగ్రి-లా సదస్సులో యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు
- భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరిస్తోందని ప్రశంస
- మిత్రదేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాలని అమెరికా పిలుపు

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక 'శక్తివంతమైన దేశం' అని, ప్రాంతీయ బలాల సమతుల్యతకు కీలకమైన శక్తిగా నిలుస్తోందని అమెరికా రక్షణ శాఖ మంత్రి మిగతా 2లో

## రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..



- రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.
- శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది.

రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, మిగతా 2లో

## నన్ను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలనుకుంటున్నారు



- తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తతల మధ్య బాల్క సుమన్ అరెస్ట్
- పోలీసులను అడ్డుకుని, నినాదాలు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపేనన్న బాల్క సుమన్
- అరెస్టు సమయంలో ఉద్రిక్తత

తనను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. అరెస్ట్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మిగతా 2లో

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల

# సమయం మార్పు

- వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన గాదె వెంకటరెడ్డి
- రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
- ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఉదయం 8.30 గంటలకే ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
- ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో జాతీయ పతాకావిష్కరణతో పాటు అన్ని రకాల అధికారిక అవతరణ కార్యక్రమాలను కేవలం గంటన్నర వ్యవధిలోనే (ఉదయం 10 గంటల కల్లా) పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
- ఎండలు ముదరక ముందే వేడుకలను ముగించడం ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

**గంటన్నరలోనే వేడుకలు పూర్తి**

**గాదె వెంకటరెడ్డి మృతిపై రేవంత్ సంతాపం**

**రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు అని కితాబునిచ్చిన రేవంత్**

**రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని వ్యాఖ్య**



రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ మిగతా 2లో

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని

# కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న కిషన్ రెడ్డి

రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ

మీకు ధాన్యం కొనే చేతగాక కేంద్రంపై విమర్శలా?.. కిషన్ రెడ్డి ఆగ్రహం

ఎక్కడా లేని సమస్య ఇక్కడే ఎందుకు?

రేషన్ బియ్యంలో మోసం



మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలా డుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు.ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే మిగతా 2లో

## ముస్లింలనే బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోంది



- రోడ్లపై నమాజ్ వద్దనుకుంటే.. : యోగి ఆదిత్యనాథ్‌కు అసదుద్దీన్ కౌంటర్
- పండుగలు, అజాన్, నమాజ్‌లపై అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శ
- హిందూ యాత్రల కోసం రోడ్లు మూస్తే తప్పులేదు కానీ నమాజ్‌కే అభ్యంతరమా? అని ప్రశ్న
- రంజాన్ సందర్భంగా మద్యం షాపులు మూసివేయాలని డిమాండ్

రోడ్లపై నమాజ్ వద్దని అంటే, అసలు రహదారులపై మతపరమైన మిగతా 2లో

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై

# జూన్ 4న అఖిలపక్ష సమావేశం

**కార్యాచరణ రూపొందించండి**

- సచివాలయంలో కేకే కమిటీ తొలి సారి సమావేశం అయింది. ఉద్యమకారుల గుర్తింపుపై కీలక నిర్ణయం తీసుకుంది.
- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, క్షేత్రస్థాయిలో పోరాడిన ఉద్యమకారులకు సముచిత గౌరవం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగంగా వేస్తోంది.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, క్షేత్రస్థాయిలో పోరాడిన ఉద్యమకారులకు సముచిత గౌరవం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగంగా వేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం కే.కేశవరావు నేతృత్వంలో మిగతా 2లో

## రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే

# ముగ్గురే డీఈవోలు

**విద్యావ్యవస్థను ప్రభుత్వం గాలికి వదిలేసింది**

- పథకం పేరు మార్చుకోండి
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు అన్నారు.
- రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉండగా 30 చోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు అన్నారు. మిగతా 2లో

## రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఎస్ఐఆర్ పై

# రాజకీయాలు చేయకండి



- ఎస్ఐఆర్ అనేది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మొదలుపెట్టిన చట్టబద్ధమైన ప్రక్రియ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు
- దీంతో కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు
- గతంలో కూడా దేశంలో పదిసార్లు ఎస్ఐఆర్ జరిగిందని చెప్పారు.

ఎస్ఐఆర్ అనేది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మొదలుపెట్టిన చట్టబద్ధమైన ప్రక్రియ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి, మిగతా 2లో

## ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద..

# ఇప్పుడు నోరు తెరిస్తే బురద

- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ
- 2028లో మన ప్రభుత్వమే వస్తుంది..
- తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి.
- ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు
- ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
- "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు.
- మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు.

**నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్**

**ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్**

**గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య**



ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహి ంచిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా..

తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. మిగతా 2లో

## బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో

# బాల్క సుమన్ బలయ్యాడు



- బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్... అద్దంకి దయాకర్ అన్నారు.
- ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.
- బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు.

బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. మిగతా 2లో

# ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

పీట్ హెగ్సెత్ ప్రశంసించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన 'షాంగ్రి-లా డైలాగ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆసియాలోనే అతిపెద్ద రక్షణ, భద్రతా వేదిక అయిన ఈ సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరించుకుంటోందని అన్నారు. "ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలను నిర్వహించేందుకు భారత్ భారీ పారిశ్రామిక, లాజిస్టిక్స్ సామర్థ్యాలను నిర్మించుకుంటోంది. దక్షిణాసియాలో, ప్రాంతీయ సమతుల్యతను కాపాడటంలో భారత్ ఒక కీలక శక్తి. శక్తివంతమైన భారత్ తన సొంత ప్రయోజనాల కోసం పనిచేయడంతో పాటు, ఈ ప్రాంతంలో బలాల సమతుల్యతను కాపాడాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక సామర్థ్యాలను పెంచేందుకు ఉద్దేశించిన సంయుక్త కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ఆందోళన వ్యక్తం చేసిన హెగ్సెత్, మిత్రదేశాలు భద్రతా బాధ్యతల్లో మరింత పాలుపంచుకోవాలని, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని దేశాలు తమ జీడీపీలో 3.5 శాతం రక్షణకు కేటాయించాలని ఆయన సూచించారు.ఇరాన్ వంటి ఇతర అంతర్జాతీయ అంశాలపై దృష్టి సారించినప్పటికీ, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికాకు ఉన్న ప్రాధాన్యం తగ్గలేదని ఆయన స్పష్టం చేశారు. 2025లో భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన పదేళ్ల రక్షణ ఒప్పందం పునాదిగా ఈ సహకారం మరింత బలపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..

పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# నన్ను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలనుకుంటున్నారు

తనపై 250కి పైగా కేసులు పెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో వేధిస్తోందని అన్నారు.రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన సాగుతోందని విమర్శించారు. సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని చెబుతూనే, నేతలను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. తాను ఎక్కడకూ పారిపోలేదని, పార్టీ కార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు.బాల్క సుమన్ అరెస్టు చేసే సమయంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం కనిపించింది. అరెస్టును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పార్టీ కార్యాలయం వద్ద గందరగోళం ఏర్పడింది. బాల్క సుమన్ తెలంగాణ భవన్‌లో ఉన్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే, పోలీసులు లోపలికి వస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం బీఆర్ఎస్ న్యాయవాదులతో చర్చలు జరిపిన పోలీసులు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు

# ముస్లింలనే బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోంది

అన్ని కార్యక్రమాలను నిషేధించాలని మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం ముస్లింలనే లక్ష్యంగా చేసుకుని వివాదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రత్యేకించి ముస్లింల పండుగలు, అజాన్, నమాజ్ చుట్టూ ఉద్దేశపూర్వకంగా సమస్యలను సృష్టిస్తూ ముస్లిం సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు.శుక్రవారం జరిగిన ఒక ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రోడ్లపై నమాజ్ అంశంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. ప్రజారవాణాకు అంతరాయం కలిగిస్తూ బహిరంగ రోడ్లపై నమాజ్ ఆమోదయోగ్యం కాదని ఇటీవల యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఒవైసీ మాట్లాడారు. "ఉత్తరాఖండ్ నుంచి ఢిల్లీ వరకు జరిగే మతపరమైన యాత్రల కోసం రోడ్డుపై బ్లాక్ చేసి టెంట్లు వేసినప్పుడు ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ముస్లింలు కేవలం శుక్రవారం లేదా పండుగ రోజుల్లో అప్పుడప్పుడు రోడ్డుపై నమాజ్ చేస్తేనే సమస్యగా చూస్తున్నారు" అని ఆయన అన్నారు. హిందూ పండుగల సమయంలో మాంసం, గుడ్ల అమ్మకాలపై ఆంక్షలు విధించడాన్ని కూడా తప్పుబట్టారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 మత స్వేచ్ఛను ప్రస్తావిస్తూ, ఇదే పద్ధతి పాటించదలిస్తే రంజాన్ మాసం 30 రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీవీ చర్చలు, మీడియా నిఘా కారణంగా యువత మరింత ఎక్కువగా మసీదులకు వచ్చి ప్రార్థనలు చేస్తున్నారని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మసీదుల నుండే ఫత్వాలు జారీ చేసి పోరాడిన అల్లామా ఫజల్ ఎ హక్ ఖైరాబాదీ వంటి ఇస్లామిక్ పండితుల త్యాగాలను ఆయన గుర్తుచేశారు

# రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఎస్ఐఆర్ పై రాజకీయాలు చేయకండి

బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. గతంలో కూడా దేశంలో పదిసార్లు ఎస్ఐఆర్ జరిగిందని చెప్పారు. ఇప్పటి వరకు దేశంలో 57వేల కోట్ల ఓటర్లను ప్రక్షాళన చేశారన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ పార్టీ నుండి బూత్ ఏజెంట్ లను నియమిస్తామని చెబుతున్నారని దానిని స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ బెంగాల్ లో మమతా బెనర్జీ ఓటమికి కారణం ఎస్ఐఆర్ అని చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఎస్ఐఆర్ రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. కాబట్టి రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ఎస్ఐఆర్ రాజకీయాలు చేయవద్దని చెప్పారు. ఇదే విధంగా హైదరాబాద్ లో చాలా మంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు ఉన్నారని వారిని ఎస్ఐఆర్ పరిధిలోకి రాకుండా ఉండేందుకు ప్రయత్నం భారతీయ జనతాపార్టీ చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు. రైతులకు గోనె సంచులు కూడా సప్లై చేయడం లేదని, రైతుల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదని విమర్శించారు. ఇంకా కూడా కొనుగోలు సెంటర్‌లోనే ధాన్యం ఉందని అన్నారు.

# బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో బాల్క సుమన్ బలయ్యాడు

ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 'హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అబద్ధపు ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, వివిధ రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలి.' అని అన్నారు.

## విశాఖకు రూ. 1,500 కోట్ల

## విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయి: శ్రీభరత్

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించేందుకు 'దిశ' సమావేశం ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోందని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అన్నారు. విశాఖలో నిర్వహించిన దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయని శ్రీభరత్ ప్రకటించారు. ఇందులో భాగంగా మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక పనులను చేపట్టబోతున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల సమయం మార్పు

తలపెట్టిన రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఉదయం 8.30 గంటలకే ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో జాతీయ పతాకావిష్కరణతో పాటు అన్ని రకాల అధికారిక అవతరణ కార్యక్రమాలను కేవలం గంటన్నర వ్యవధిలోనే (ఉదయం 10 గంటల కల్లా) పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎండలు ముదరక ముందే వేడుకలను ముగించడం ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ వేడుకలకు హాజరయ్యే అతిథులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గాదె వెంకటరెడ్డి రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచారని, ఆయన హయాంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన ఆయన, మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని సీఎం పేర్కొన్నారు.1940 జులై 10న ప్రకాశం జిల్లా పావులూరులో జన్మించిన గాదె వెంకటరెడ్డి న్యాయశాస్త్రం అభ్యసించారు. ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి తన 27వ ఏటనే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1991 (ఉప ఎన్నిక), 1994లో పర్చూరు నుండి, అలాగే 2004, 2009లలో బాపట్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా విజయం సాధించారు.ఉమ్మడి ఏపీలో అగ్ర నేతలైన నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్యల మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖతో పాటు పలు కీలక శాఖల మంత్రిగా ఆయన సమర్థవంతంగా సేవలందించారు. కాంగ్రెస్ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీ, వైసీపీలలో కూడా కొనసాగారు. ఒక విలువలతో కూడిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ముగించి నిష్క్రమించిన గాదె వెంకటరెడ్డి మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.'పార్టీ కోసం అందరూ పనిచేయాల్సిందే. కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులతో సహా. నాకు కూడా మినహాయింపు ఇవ్వొద్దు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియమించిన ఇన్‌చార్జీలతో సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలతో మమేకం కావాలి. నా అసెంబ్లీ నియోజకవర్గాన్ని వేరే వారికి అప్పగించండి. నాకు ఏదైనా ఇతర అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వండి. నేనే వెళ్తా. ఆ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతా. వారితో కలిసి ఎస్ఐఆర్ విషయంలో పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు 45 లక్షల పార్టీ సభ్యత్వం చేర్పించామని, పార్టీ సభ్యులు ఒక్కొక్కరు ఇంకో ఓటు వేయించడంతో పార్టీ అధికారంలోకి వచి?చందని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలవాలని, ఇందుకోసం కనీసం కోటి ఓట్లు రావాల్సి ఉంటుందని అన్నారు. అలా రావాలంటే పార్టీకి సంబంధించిన ఒక్క ఓటు కూడా ఎస్ఐఆర్ ద్వారా పోకుండా ఉండాలని, ఇందుకు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలు, మంత్రులతో సహా అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం ఇందిరాభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), అడ్వైజరీ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తేలిగ్గా తీసుకోవద్దు. ఈ కార్యక్రమంపై పార్టీ పక్షాన అవగాహన పెంచుకోవాలి. ఎస్ఐఆర్ కారణంగా వలసదారుల ఓట్లకు ఇబ్బంది రావచ్చు. వారి ఓట్లు పోకుండా చూడాలి. లంబాడీ, ఆదివాసీ, మైనార్టీ, దళిత, మహిళా ఓట్ల విషయంలో సమస్యలు రావచ్చు. ఈ సమస్యల పరిష్కారమెలా అన్న దానిపై బూత్‌స్థాయి కార్యకర్తలకు అవగాహన కల్పించాలి. గతంలో పార్టీ డిజిటల్ సభ్యత్వం చేర్పించిన వారికి ఈ విషయంలో కీలక బాధ్యతలు అప్పగించాలి.ఎస్ఐఆర్ కోసం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు, 17లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను నియమించాలి. అసెంబ్లీ ఇన్‌చార్జులు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందే. వారు సరిగా పనిచేస్తేనే ఓట్లు పోకుండా ఉంటాయి. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్‌లోని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్ నగర పరిధిలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలి. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్లస్టర్ వారీ సమావేశాలు నిర్వహించాలి..' అని సీఎం సూచించారు. కొందరు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కేడర్ పూర్తిగా సోషల్ మీడియా వారియర్లుగా మారిపోయి పనిచేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు మనం సోషల్ మీడియాలో వీక్ అయ్యాం. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లు అయ్యారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ప్రచారం తప్ప పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయనివ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు రీచ్ కావడం లేదు. ఎమ్మెల్యేలు పాల్గొన్న కార్యక్రమాలు, ఎంపీలు కొబ్బరికాయలు కొట్టిన కార్యక్రమాలే సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. పార్టీ కోసం ఎలాంటి ప్రచారం జరగడం లేదు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు సోషల్ మీడియాలో శిక్షణ ఇవ్వాలి. నేతలు ఈ తీరును సరిచేసుకోవాలి. నేతలు కార్యకర్తల వద్దకు వెళితేనే, కార్యకర్తలు బూత్‌స్థాయిలో ఓటరు వద్దకు వెళ్తారన్న విషయాన్ని గమనించాలి. జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కూడా కార్యకర్తల వద్దకు వెళ్లి కలవాలి. నేను కూడా 10 రోజులకోసారి క్షేత్రస్థాయికి వెళ్లి పార్టీ కార్యకర్తలను కలుస్తా. నెలలో మూడు రోజులు పార్టీకి కేటాయిస్తా. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లందరూ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి..' అని సీఎం చెప్పారు. పలువురు మంత్రులు, పార్టీ నేతలు మాట్లాడుతూ ఎస్ఐఆర్‌తో పాటు పార్టీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు.

# ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద

మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.ఇందిరా పార్క్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్లను చేస్తా అన్నడు రేవంత్ రెడ్డి. చేవెళ్లలో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో 18 శాతం ఎస్సీలకు, 12 శాతం ఎస్టీలకు.. మొత్తం 30 శాతం ప్రభుత్వం కాంట్రాక్టుల్లో మీకే ఇస్తా అని చెప్పి గద్దెనెక్కిండు. కామారెడ్డిలో ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం వాటా అని చెప్పిండు. అంటే మొత్తం 72 శాతం వాటా.. ఈ రెండున్నరేళ్లలో రూపాయి టెండరు పిలిస్తే 72 పైసలు మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీలకే రావాలి. రేవంత్ రెడ్డి వచ్చాక 4 లక్షల కోట్లు అప్పు చేసిండు.. 4 లక్షల కోట్ల అప్పులో మొత్తం నాలుగు రూపాలన్నా బీసీ,ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చినవా.. చెప్పే దమ్ముందా..? శ్వేత పత్రం ఇచ్చి దమ్ముందా..? అని ప్రశ్నించారు.తెల్లారి లేస్తే నోటికొచ్చిన సొల్లు వాగుడు.. నోటికొచ్చిన పనికిమాలిన మాటలు.. ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద.. అది తప్ప ఏం లేదు..బూతులు, బురద తప్ప ఒక్కటంటే ఒక్క పనిచేసిండా.. ఆలోచన చేయండన్నారు కేటీఆర్. కేసీఆర్ ఏమో అధికారులకు మీరు రొటీన్ ఫైళ్లు నా దగ్గరకు తీసుకురాకండి..చిన్న స్థాయిలో ఉండే చిన్న కాంట్రాక్టర్లను ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కాపాడండి.. పైకి తీసుకురండి అని ఆయన అప్పజెప్తే నువ్వు పెద్ద పెద్ద మాటలు చెప్పి వచ్చి ఎవరికి ఇస్తున్నవ్ ఇయ్యాళ్ల కాంట్రాక్టులు...? అని కేటీఆర్ ప్రశ్నించారు.ఇవాళ కాంట్రాక్టులు ఇస్తున్నది కేవలం ఇద్దరికే.. ఈ రాష్ట్రంలో కాంట్రాక్టులు వస్తున్నయంటే రేవంత్ రెడ్డి బావమరిదికి .. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకుకు.. తప్ప ఇంకో వేరే మనిషికి వచ్చిందా..? వేరే ఏ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరుడికి వచ్చిందా.. మీరు ఆలోచన చేయాలన్నారు. మరి వాళ్లకే ఎందుకొస్తన్నయ్.. వాళ్లకు మాత్రమే కాదు. బీజేపీ వాళ్లకు కూడా వస్తున్నయ్. మన తెలంగాణలో కాంట్రాక్టులు బీజేపీ ఎంపీలకు కూడా వస్తున్నయ్. కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఒక్క బీజేపీ ఎంపీకి కాంట్రాక్టులు రాలేదు. కానీ ఇయ్యాళ రేవంత్ రెడ్డి వచ్చినంక యంగ్ ఇండియా స్కూల్స్ అని పెడితే ఒక్క ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీకి కాంట్రాక్టు రాలే . కానీ బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి మాత్రం బ్రహ్మాండంగా వచ్చినయ్. అట్లాగే రేవంత్ రెడ్డి రోడ్లు టెండర్లు పిలిస్తే ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సోదరుడికి రాదు.. కానీ బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు మాత్రం రూ.1300 కోట్ల కాంట్రాక్టు వస్తదని మండిపడ్డారు.ఢిల్లీకి డబ్బులు పంపకపోతే సీటు గాయబ్.. అందరికీ తెలుసు.. మీకు.. నాకు.. వాళ్ల మంత్రులకు కూడా తెలుసు. సరే గద్దెనెక్కిండు నూరు రోజుల్లో ఆరు గ్యారంటీలు అన్నడు. ప్రతీ సంవత్సరం ఒక్కో పేద కుటుంబానికి రెండున్నర లక్షలు రూపాయలిస్తా అన్నడు.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్నడు. మరి నూరు రోజులంటివి.. ఇన్ని కథలు చెప్తివి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రంలో మక్కలు, వడ్లు కొనుగోలు కాక రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇవాళ ఏ ఒక్క ఊరికైనా కాంగ్రెస్ వాళ్లు వెళ్లే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టి, బొంద పెట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలిపెట్టకుండా ఎట్లా పోరాడారో, బడుగుల సమస్యలపై కూడా అలాగే పోరాడతామన్నారు. బడుగు వర్గాల సమస్యలపై అధికారులకు, మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఒకవేళ వాళ్ళు వినకపోతే భవిష్యత్తులో జంతర్ మంతర్ లేదా ఢిల్లీ వేదికగానైనా పోరాడుతామన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై జూన్ 4న అఖిలపక్ష సమావేశం

ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మొదటిసారిగా సమావేశమైంది. కేకే అధ్యక్షతన కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని ఈ సందర్భంగా కమిటీ నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కె.కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశలలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్?లు, విద్యార్థులు, ఆర్టీసీ కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

గుర్తింపు అందేలా సిఫార్సులు:

తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో పాత్రికేయులతో మాట్లాడిన ఆమె, మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములు, నిర్ణయాధికారులు, నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉన్నప్పటికీ, ఒక దశలో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే సంకుచిత భావజాలం సమాజంలో పెరిగిందని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే ముగ్గురే డీఈవోలు

సిద్దిపేట జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారి పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉండగా 30 చోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్య పై పూర్తిస్థాయిలో దృష్టి సారించ లేకపోతున్నట్లు చెప్పారు. తక్షణమే రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ ఛేశారు. పాఠశాలల్లో స్కావెంజర్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు, డీఏల సమస్యలతో పాటు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉన్నారని మిగతా 30 చోట్ల పోస్టులు ఖాళీగా పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. ఇవాళ సిద్ధిపేటలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రాజకీయ కక్షతో మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి బడుల అభివృద్ధిని కుంటుపరిచారని ధ్వజమెత్తారు.కావాలంటే పథకం పేరు మార్చుకోవాలి కానీ, బడుల అభివృద్ధిని ఆపొద్దని సూచించారు. కొత్తగా పాఠశాలల్లో ఒక్క గది కూడా కట్టే ప్రయత్నం చేయడం లేదని పాఠశాలల్లో స్కావెంజర్ల బిల్లులు గత ఏడాదివి నాలుగు నెలలు, ఈ ఏడాదివి నాలుగు నెలలు పెండింగ్‌లో ఉండటంతో ఆ భారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పడుతోందన్నారు. పెండింగ్ బిల్లులు, డీఏల సమస్యలతో పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఆర్థిక క్షోభకు గురిచేస్తోందని దుయ్యబట్టారు.వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌కు కోత పెట్టేందుకే రేవంత్‌రెడ్డి సర్కార్.. 3 గంటలు చాలని ఈఆర్సీ ముందు కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయి. అమెరికా వేదికగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయి" అని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు

ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు.ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని అయినా రైతులకు ఇబ్బంది లేకుండా మేమే కొంటున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు చేస్తున్న ఆరోపణకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధాన్యం సేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ధాన్యం తీసుకోదన్నారు. ఇవాళ హైదరాబాద్?లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని మీకు చేతగాక కేంద్రంపై విమర్శలా అని ప్రశ్నించారు.ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం వద్ సరైన ప్రణాళిక లేదని ప్రభుత్వం దృష్టంతా కమీషన్లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ పై ఉందని ఆరోపించారు. మేం యాత్ర చేసే వరకూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని సమస్య కేవలం తెలంగాణలో మాత్రమే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. పొరుగున ఉన్న ఏపీలో ప్రభుత్వం, అధికారులు సమన్వయం చేసుకుంటున్నారని చెప్పారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేని దురదృష్టకర పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని వీటిని ఓ ఆర్నెళ్ల ముందు వీటిని తెచ్చుకుంటే ఏం రోగం వచ్చిందని మండిపడ్డారు. ఇవాళ్టి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కొనుగోలు కోటా పూర్తి కాలేదని అలాంటిది మమ్మల్ని విమర్శించే నైతిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కడిదన్నారు.తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన సన్నబియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తూ అక్కడి నుంచి నాసిరకమైన సన్ని బియ్యం దిగుమతి చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. వాటినే రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఎవరి ఆశీస్సులతో ఇదంతా జరుగుతోందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యంలో మోసం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమాషా అయిపోయిందని మాటకు ముందు కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడమే పనిగా మారిందన్నారు. వీళ్లు మాత్రమే నీతిగా పని చేస్తారనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కం అంశం తన దృష్టికి రాలేదన్నారు. రబీ సీజన్‌కు సబ్సిడీ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారుకురిపించారు. ఆయన కర్ణాటకకు అందించిన సేవలను కొనియాడారు. సిద్ధరామయ్య రాజకీయ ప్రస్థా నం సామాజిక న్యాయానికి, పట్టుదలకు నిదర్శనమని అభివర్ణించారు .దేవుడు వరాలు లేదా శాపాలు ఇవ్వడని, కేవలం అవకాశాలు మాత్రమే ఇస్తాడని, వాటిని మనం ఎలా వాడుకుంటామనేదే ముఖ్యమని శివకుమార్ పేర్కొన్నారు. మైసూరులో ఓ సాధారణ గ్రామం నుంచి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన సిద్ధరామయ్య జీవితం అందరికీ ఆదర్శమన్నారు. 2020లో తాను కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన తనకు ఓ కొండలా అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
జనరల్ న్యూస్
సోమవారం -01- జూన్- 2026

## అవిరే మోహన్ రావు కి కురవి మండల
## కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అధిష్టానాన్నీ కోరుతున్న..
### యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్




లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో .అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తాడు మోహన్ రావు.. . కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి మోహన్ రావు:. కష్టకాలంలో పార్టీ జెండాను తన భుజాలపై వేసుకొని ఎవరికి భయపడకుండా ముందు నడిచిన వ్యక్తి అవిరే మోహన్ రావు కురవి మండలం డోర్నకల్ నియోజకవర్గం..!:.యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం నూతనంగా ఏర్పాటు చేస్తున్న మండల కమిటీలో అవిరే మోహన్ రావుని గుర్తించి కురవి మండల అధ్యక్ష పదవి కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా ఎవరికీ అదరకుండా బెదరకుండా పార్టీ జెండాను తన భుజాలపై వేసుకొని కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకుడు మోహన్ రావు బీసీ సామాజిక వర్గానికి చెందిన మోహన్ రావు అన్ని కులాలకు సుపరిచితుడుగా ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా మండలంలో తన వంతు సహాయం అందిస్తూ ముందుంటాడు, కాంగ్రెస్ పార్టీ లో అన్ని అర్హతలు ఉన్నా నాయకుడు మోహన్ రావు. అధిష్టానం మోహన్ రావు కష్టాన్ని గుర్తించి కురవి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులుసిలివేరు అనిల్ అన్నారు.

## అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు
### ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం



ఖమ్మం :లోకల్ గైడ్ మే 31: క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్‌ఫెక్షన్లు మరియు ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు.వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు, మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్ ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు (బోన్ లింగ్ థింకింగ్ ) మరియు ఎముక పునర్నిర్మాణం బోన్ రీ కన్స్ట్రక్షన్ చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపుచేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్‌ఫెక్టెడ్ నాన్-యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్, సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపు విజయవంతంగానిర్వహించినట్లు వెల్లడించారు.అత్యంత క్లిష్టమైన కేసుగా లారీ డ్రైవర్ సోమేశ్వరరావు చికిత్సను వైద్యులు వివరించారు. రెండు కాళ్లలో తీవ్రమైన క్రష్ ఇంజరీలు, విస్తృతమైన సాఫ్ట్ టిష్యూ నష్టం కారణంగా కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ మరియు దీర్ఘకాలిక పునరావాస చికిత్సల ద్వారా 13 సెంటీమీటర్ల ఎముక పునర్నిర్మాణం చేసి అవయవాలనుకాపాడగలిగినట్లు తెలిపారు. సుమారు 13 నెలల చికిత్స అనంతరం రోగి తిరిగి నడిచే స్థితికి చేరుకున్నట్లు చెప్పారు.అదే విధంగా, తీవ్రమైన వాల్గస్ డిఫార్మిటీ, ఆస్టియోఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణ జీవితం అందించినట్లు వివరించారు.రోడ్డు ప్రమాదాలు, దాడుల కారణంగా బహుళ ఫ్రాక్చర్లు, తలకు గాయాలతో చేరిన పలువురు రోగులకు దశలవారీ శస్త్రచికిత్సలు నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేసినట్లు తెలిపారు.ఈ విజయాలు వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## ఎసిబికి పట్టుబడిన రిటైర్డ్ తహశీల్దార్‌కు జైలు శిక్ష



లోకల్ గైడ్' నేలకొండపల్లి" ఖమ్మం జిల్లా': ఖమ్మం జిల్లా నేలకొండపల్లి తహశీల్దార్‌గా పని చేసిన గుండ్ల నరసింహారావు ఎసిబి దాడిలో పట్టుబడ్డ రిటైర్డ్ తహశీల్దార్‌కు రెండేళ్ల జైలు శిక్షను విధిస్తూ ఎసిబి కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. 2011లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి తహశీల్దార్‌గా పని చేసిన గుండ్ల నరసింహారావు వ్యవసాయ భూమికి ఎన్‌ఓసీ జారీ చేయడానికి రూ.3 వేల లంచం అడిగారు.దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించాడు. అప్పటి ఎసిబి సీఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి తహశీల్దార్‌ను అరెస్ట్ చేశారు. శుక్రవారం తహశీల్దార్‌కు వరంగల్ ఎసిబి కోర్టు జడ్జి కె.దేశ్‌పాండే రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. ఈ ప్రాసిక్యూషన్‌కు ప్రస్తుత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిబి డీఎస్పీ వై.రమేష్, సీఐ శేఖర్, ఈ కేసులో పీపీ జ్యోతిరెడ్డి, కోర్టు కానిస్టేబుల్ నరసింహారావు, తదితరులు సహకరించారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష..



లోకల్ గైడ్' ఖమ్మం:మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి ఖమ్మం న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని, వారికి నిర్వహించిన బ్రీత్ అనలైజర్ పరీక్షలో అనుమతించిన పరిమితికి మించి ఆల్కహాల్ స్థాయిలో నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసులను విచారించిన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (స్పెషల్ మొబైల్ కోర్టు), ఖమ్మం న్యాయమూర్తి శ్రీమతి బి. నాగలక్ష్మి ధారావత్ సాయి కి 15 రోజులు, యనాల అఖిల్ రెడ్డి 7 రోజుల సాధారణ జైలు శిక్ష విధించబడిందని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు ప్రాణాపాయ ప్రమాదాలకు దారితీస్తాయని, ప్రజలు రహదారి భద్రతా నియమాలను పాటించి, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సూచించారు.

## రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఘనంగా జన్మదిన సంబరాలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 31 . (లోకల్ గైడ్).రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్లశ్రీధర్ బాబు జన్మదినోత్సవాలను ఘనంగా జరిగాయి.తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్.కె.పురం స్థానికంగా పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో మంత్రి , వారి కుటుంబ సభ్యుల నామధేయాలతో, గోత్రనామాలతో ప్రత్యేక అర్చన మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మంత్రివర్యుల కు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందించాలని ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ పూజా కార్యక్రమాల అనంతరం, స్థానిక శ్రీరామకృష్ణపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యు పి హెచ్ సి) నందు రోగులకు పేదలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా. కానాల. సాయి కిరణ్ మరియు (యూపీ హె సి) వైద్య సిబ్బంది. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ,వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరిలక్ష్మీనరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర కోశాధికారి ఊరే ప్రసాదరావు ,రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవులపల్లిఅశోక్ కుమార్ ,ప్రచార కార్యదర్శి గూడ జయరాం ప్రముఖ సినీ దర్శకుడు ఆదిత్య, వింజమూరి మనోహర్రావు, రాష్ట్ర బ్రాహ్మణ మహిళ నాయకురాలు అబ్బరాజు రూప, సాయి ప్రశాంత్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి , పున్న గణేష్ నేత ,ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు తలాటి రమేష్ నేతశ్రీ రాజేశ్రీ. రామారావు., సాయికుమార్,బి, వెంకటేశ్వర్లు, హేమాద్రి శ్రీనివాస్ కాలనీకి చెందిన ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు, సీనియర్ సిటిజన్లు, కాలనీ వాసులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ ఉచిత మెగా వైద్య శిబిరం
## మందుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి తుమ్మల



లోకల్ గైడ్' ఖమ్మంఖమ్మం కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం మందుల పంపిణీ కార్యక్రమం ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటుమంత్రి తుమ్మల కామెంట్స్ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు యావత్ దేశానికి మార్గదర్శిగా నిలిచాయితెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ఎన్టీఆర్ గారు ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం పక్కా ఇళ్ళు జనతా వస్త్రాల సంక్షేమ పథకాలు అన్ని రాజకీయ పార్టీలకు ఆదర్శంగా నిలిచాయి.ఎన్టీఆర్ గారి స్ఫూర్తితో రామరాజ్యం ఇందిరమ్మ రాజ్యం రెండింటిని కలిపి సీఎం రేవంత్ ప్రజాపాలన .పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం తపించిన మంచి మనసున్న నాయకుడు ఎన్టీఆర్.ఎన్టీఆర్ గారి దీవెనలతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన కమ్మ మహాజన సంఘం వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు

## నల్లగొండ జిల్లా వ్యాప్తంగా
## విస్తృత నాఖా బందీ -- ఆకస్మిక వాహన తనిఖీలు.

దాదాపు 1500 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు.

అనుమానస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ..ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం ..

నేర నియంత్రణకు నిరంతర తనిఖీలు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 31. (లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ , ప్రజల్లో భద్రతాభావం పెంపొందించే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిల్లో నాఖా బందీ నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని వివిధ ప్రాంతాల్లో తనిఖీలను పరిశీలిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా 47 చెక్ పాయింట్లు ఏర్పాటు చేసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండతో పాటు ప్రధాన పట్టణాలు, జాతీయ రహదారులు, రద్దీ కూడళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు మరియు రాత్రి వేళల్లో యువకుల గుంపులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు మరియు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, నంబర్ ప్లేట్లు పరిశీలించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్లు మార్పులు చేసిన వాహనాలు, నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే మొత్తం 738 వాహనాలపై చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలు నమోదు చేశారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వాహనాల కదలికలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ,"జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించము. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారు, రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము" అని స్పష్టం చేశారు.అదేవిధంగా యువత చట్టాలను గౌరవించి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించిన ఎస్పీ, రోడ్లపై స్టంట్లు చేయడం, అధిక శబ్దాలతో వాహనాలు నడపడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే సమాచారం అందించాలని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది.
### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మే 31. (లోకల్ గైడ్).కనగల్ మండల కేంద్రంలో రూ.6 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి ,పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

## రిటైర్డ్ పోలీసుల సేవలు ఆదర్శప్రాయం..
## సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్
### -పదవీ విరమణ పొందిన 12 మంది పోలీసు సిబ్బందికి ఘన సన్మానం



సైబరాబాద్, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన 12 మంది పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పదవీ విరమణ పొందిన వారిలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) ఎం.ఫజ్లూర్ రెహమాన్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ జి. రామ్‌చందర్, చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎం.నరసింహారెడ్డి, జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కమల్ గౌరీ సయ్యద్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం.డి.సర్దార్ బేగ్, మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం. నారాయణ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ఎస్ఐలు ఎస్. నాగభూషణం, బి.రమేష్, ఎం. సుధాకర్ రెడ్డి, పి.లక్ష్మయ్య, బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. హుస్సేన్ పీరా, శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ ఉన్నారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ..పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా భావానికి ముగింపు కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన ప్రతి పోలీసు సిబ్బందిని అభినందించారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చిన రిటైర్డ్ సిబ్బంది సేవలు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తాయని అన్నారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఆ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా కీలకమని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. తమ సుదీర్ఘ అనుభవాన్ని యువ పోలీసు సిబ్బందితో పంచుకుంటూ వారి వృత్తి నైపుణ్యాల పెంపొందనకు తోడ్పడాలని, అవసరమైన సందర్భాలలో భవిష్యత్తులో కూడా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఓ వెంకట్ రెడ్డి, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం





లోకల్ గైడ్ ' కూసుమంచి ' .. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిఅన్ని మతాల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాంకూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటికూసుమంచి, మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్లు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు.ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క- సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మే 31.(లోకల్ గైడ్)ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12 డివిజన్ లో ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను నల్గొండ మున్సిపల్ కార్పొరేటర్ మామిడి కార్తీక్ పంపిణీ చేసినారు .ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్. ఎస్ కె సలీం, వార్డ్ ఆర్ పి లు నాయకులు గుండ బోయిన నరసింహ, ఏడుకొండ ప్రసాద్, మహమ్మద్ బషీర్, మంచి కంటి సిద్ధార్థ, పెరిక చిట్టి, మొహమ్మద్ ఖలీల్, రబ్బాని, మహేష్, శివ, అఫన్, ఇస్మాయిల్, కాసిం, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## పాలకూరి సునీత పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 31. (లోకల్ గైడ్).కనగల్ మండలంలోని బుడమర్లపల్లి గ్రామ వాగులోని ఇసుక క్వారీ పైకప్పు కూలి మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన పాలకూరి సునీత పార్థివ దేహాన్ని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం సందర్శించి నివాళులర్పించారు .ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సునీత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1,2,3,4, డివిజన్లలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మే 31 (లోకల్ గైడ్).ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1,2,3 మరియు 4 డివిజన్ లో ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య



శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్లు ఆలకుంట్ల నాగరాజు(చిట్టి), పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి, రత్నగిరి తారకమ్మ,3 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి నాగరాజు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీకెండ్ ప్రత్యేక మద్యం మత్తులో వాహనాల తనిఖీలు

-293 మంది వాహనదారులపై కేసులు నమోదు



సైబరాబాద్, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ ప్రత్యేక మద్యం మత్తులో వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ అదనపు పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్-1) జి. హనుమంతరావు తెలిపారు. ఈ తనిఖీలలో మొత్తం 293 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, వారిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 241 మంది ద్విచక్ర వాహనదారులు,11 మంది ఆటోరిక్షా డ్రైవర్లు, 39 మంది కార్ల డ్రైవర్లు, ఇద్దరు భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. రక్తంలో మద్యం శాతం ఆధారంగా కేసులను పరిశీలిస్తే, 244 మంది 36 మిల్లీగ్రాముల నుంచి 200 మిల్లీగ్రాముల మధ్య, 26 మంది 201 మిల్లీగ్రాముల నుంచి 300 మిల్లీగ్రాముల మధ్య, 23 మంది 301 మిల్లీగ్రాముల నుంచి 550 మిల్లీగ్రాముల మధ్య మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. పట్టుబడిన వారందరినీ చట్టపరమైన చర్యల కోసం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై ప్రాణనష్టం జరిగితే, భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 105 ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ నేరానికి గరిష్టంగా పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం మే 25 నుంచి మే 30 వరకు మద్యం మత్తులో వాహనాలు నడిపిన 173 కేసులను న్యాయస్థానాలు పరిష్కరించాయి. వీరిలో నలుగురికి జరిమానాతో పాటు జైలు శిక్ష, ఐదు మందికి జరిమానాతో పాటు సామాజిక సేవా శిక్ష విధించగా, 164 మందికి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ప్రజల భద్రత దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది...

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి


పొంగులేటి శ్రీనివాసరెడ్డి

25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచాం

ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జూన్ 1 నుంచి ప్రారంభంరూ.5.20 కోట్లతో కొండాపురం--పొన్నెకల్లు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

మంత్రి పొంగులేటి





ఖమ్మం రూరల్, మే-31:లోకల్ గైడ్ :ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో రూ.5 కోట్ల 20 లక్షల వ్యయంతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయడం లేదన్నారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే రాష్ట్రవ్యాప్తంగా మౌళిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నామని తెలిపారు.రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేర రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశామని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని చెప్పారు.సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామని మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డు కలిగిన కుటుంబా లకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇప్పటికే 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత మంజూరు ప్రక్రియ ప్రారంభమవు తుందని, ఈ దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లను కేటాయిస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పక్కా గృహ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.కొండాపురం--పొన్నెకల్లు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్‌ల పంపిణీ

-మహిళల స్వయం ఉపాధికి తోడ్పాటే లక్ష్యం..ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేర్లింగంపల్లి, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ..మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి కుట్టు మిషన్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ, ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి కార్యక్రమాలు అభినంద నీయమని పేర్కొన్నారు. అలాగే, మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం వంటి రంగాలలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని కొనియాడారు. నిరుపేదల అభ్యున్నతి కోసం ట్రస్ట్ చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారత, స్వయం ఉపాధి ప్రోత్సాహం కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ఈ సహాయము ఉపయోగ పడుతుందని పేర్కొంటూ మిరియాల ప్రీతం ట్రస్ట్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల రాఘవరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నర్నే శ్రీనివాస్, సుబ్బారావు, త్రినాథ్, కృష్ణ, పరదేశి నాయుడు, ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణలు, జూన్ 5న అవగాహన సదస్సు

-ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాల కోసం త్రికర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం




రంగారెడ్డి, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గిరిజన యువతీ యువకులకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు గిరిజన అభివృద్ధి సంస్థ (త్రికర్), రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 2026 జూన్ 05న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత శిక్షణలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి రంగంలో రాణించేలా మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమాలలో బ్యూటీ థెరపిస్ట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ ఫోటో మేకప్ ఆర్టిస్ట్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, సీఆర్ఎం డొమెస్టిక్ నాన్-వాయిస్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్, స్పెషలైజ్డ్ సివింగ్ మిషన్ ఆపరేటర్, డొమెస్టిక్ ఐటీ హెల్ప్‌డెస్క్ అటెండెంట్, వేర్‌హౌస్ అసోసియేట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, టెలికాం కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్, ఇన్-స్టోర్ ప్రమోటర్, హ్యాండ్ హెల్డ్ డివైజ్ టెక్నీషియన్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, వేర్‌హౌస్ సూపర్వైజర్ తదితర కోర్సులు అందుబాటులో ఉంటాయి. ఈ శిక్షణలకు 8వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హత కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతల సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం (ఎస్-19)లో దరఖాస్తు చేసుకోవచ్చు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన సదస్సు 2026 జూన్ 05 న రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని రైతు వేదికలో నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాలకు 9515258269 సెల్ నంబర్‌ను సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు.

## నకిలీ జిఓలతో రూ.12 కోట్ల భూ మోసం.. ప్రధాన నిందితుడు రాధాకృష్ణ అరెస్ట్

-గండిపేట ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర బట్టబయలు.. డ్రైవర్‌తో కలిసి పోలీసుల వలలోకి




సైబరాబాద్, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గండిపేట గ్రామ సర్వే నెంబర్18లోని విలువైన ప్రభుత్వ పోరంబోకు భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు (ఫేక్ జి ఓల), తప్పుడు సీసీఎల్ఏ ప్రొసీడింగ్స్, నకిలీ ఎన్ఓసి లు, అధికారిక రికార్డులు సృష్టించిన భారీ భూ మోసం కేసులో నార్సింగి పోలీసులు ఏ9 వెలది రాధాకృష్ణ (53), అతని డ్రైవర్ ఏ10 గ్యారా ప్రవీణ్ కుమార్ (34)లను అరెస్ట్ చేశారు. క్రైమ్ నెంబర్ 990/2026లో బిఎన్ఎస్ సెక్షన్లు 338, 336(3), 318(4), 61(2) కింద నమోదైన ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. దర్యాప్తులో రాధాకృష్ణ గతంలో ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో పలువురిని మోసం చేసినట్లు, అతనిపై తెలంగాణలో వివిధ పోలీస్ స్టేషన్ లలో చీటింగ్, ఫోర్జరీ, నమ్మకద్రోహం కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. గండిపేట ప్రభుత్వ భూమిపై చట్టబద్ధ హక్కులు లేవని తెలిసినా, భూమి రెగ్యులరైజేషన్, సక్సెషన్, ఇతర ప్రభుత్వ అనుమతులు ఇప్పిస్తామని నమ్మబలికి నిమ్మల రాజేష్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, గారెల మంగా, కొవ్వూరు సునీల్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజకీయ నాయకుడు బ్రహ్మనాయుడు, ఆయన సోదరుడు రమేష్‌లతో కలిసి కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో భాగంగా నకిలీ జిఓలు, తప్పుడు ప్రభుత్వ పత్రాలు తయారు చేసి సుమారు రూ.12 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుల వద్ద నుంచి అసలు ప్రభుత్వ జిఓలు, ఐదు ల్యాప్‌టాప్‌లు, 12 చెక్‌బుక్స్, 13 స్టాంపులు, 7 బ్యాంక్ పాస్‌బుక్స్, 10 ఏటీఎం కార్డులు, 31 కీలక పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతుండగా, పూర్తి ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు నార్సింగి పోలీసులు వెల్లడించారు.

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కీలక అభివృద్ధి ప్రతిపాదనలకు ఆమోదం

-రూ.161 కోట్లతో శాశ్వత కార్యాలయ భవనం, రహదారుల అభివృద్ధి, ప్రజారోగ్య ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్




సైబరాబాద్, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) 4వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (ఎంఏ అండ్ యూడీ) జయేష్ రంజన్, అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కమిషనర్, అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులు, చీఫ్ ఇంజనీర్, చీఫ్ సిటీ ప్లానర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొత్తం 11 అజెండా అంశాలను పరిశీలించగా, ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ) సేవల వినియోగానికి సంబంధించిన ఒక అంశాన్ని ఉపసంహరించగా, మిగిలిన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. జె.జె.నగర్-కొంపల్లి (ఫాక్స్ సాగర్ సరస్సు) మార్గంలో 30 మీటర్ల వెడల్పు రహదారి అభివృద్ధి ప్రణాళిక, అమీన్‌పూర్ కమాన్-గాంధీ విగ్రహం-బంధం కొమ్ము చెరువు మార్గంలో 45 మీటర్ల వెడల్పు రహదారి అభివృద్ధి ప్రణాళికలకు ఆమోదం లభించింది. దీంతో రహదారి అనుసంధానం మెరుగుపడి భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందనున్నాయి. ఖానామెట్ గ్రామ పరిధిలోని ముడికుంట సరస్సు సమీపంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణానికి సుమారు రూ.161 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది. జి ప్లస్ 8 అంతస్తులతో నిర్మించనున్న ఈ భవనాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా జి ప్లస్ 12 వరకు విస్తరించే అవకాశం కల్పించనున్నారు. టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలలో సిబ్బంది నియామకానికి హేతు బద్ధీకరణతో ఆమోదం లభించగా, కొత్తగా విలీనం అయిన పట్టణ స్థానిక సంస్థల ప్రాంతాలలో దోమల నియంత్రణ కోసం ప్రత్యేక ఎంటమాలజీ పైలట్ ప్రాజెక్టుకు కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. అదేవిధంగా కార్పొరేషన్ పరిపాలనా సామర్థ్యాల పెంపు కోసం కన్సల్టెన్సీ సహాయ సేవలు, పట్టణ జీవ వైవిధ్య పరిరక్షణ కోసం రూ.5.70 కోట్ల వ్యయంతో 14 వాహన ఆధారిత బకెట్ ల్యాడర్ల నియామకం, క్రీడా సౌకర్యాల లీజు విధాన సవరణలకు కూడా స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఆమోదించిన అన్ని ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ఫలితాల ఆధారిత అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్టాండింగ్ కమిటీ అధికారులను ఆదేశించింది.

## శేరిలింగంపల్లి జోన్ అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష

-నిర్దేశిత గడువులో నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు

-జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఆదేశం




శేరిలింగంపల్లి, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ జోన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, బీటీ రోడ్ల పునరుద్ధరణ, వర్షపు నీటి కాలువల ప్రాజెక్టులు, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాళ్లు, పబ్లిక్ టాయిలెట్లు, స్ట్రీట్ లైట్లు తదితర పౌర మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా నారాయన్ అమిత్ మాట్లాడుతూ..అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతం చేయడంతో పాటు, ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించాలని సూచించారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో జోన్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మండలానికి మూడు ప్రీ ప్రైమరీ స్కూళ్లు

ఎం ఈ ఓ నిజాముద్దీన్



నారాయణపేట మే 31:తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ పాఠశాలలను కృష్ణ మండ లంలో మూడు పాఠ శాలలను మంజూరు చేసిందని మండల విద్యాధి కారి నిజాముద్దీన్ తెలిపారు. మండలంలోని ముడుమా ల,హిందూపూర్,కున్సీ గ్రామాలకు మంజూరైనట్లు పేర్కొన్నారు.జూన్ 12 నుండి 3 సంవత్సరాల నుం డి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అడ్మిషన్లు కల్పించి ఆట పాటలతో ఆహ్లాదకరమైన వాతావర ణంలో విద్యాబోధన చేయి స్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ప్రభుత్వ ఆదేశా నుసారం తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రీ ప్రైమరీ తరగతులను సద్వి నియోగం చేసుకోని తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల ను నెరవేర్చుటకు ప్రతి ఒక్క రు కృషి చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



నారాయణపేట మే 31:ప్రతి నెల చివరి ఆదివారం భారత ప్రజలకు టెలికాస్ట్ ద్వారా తన మనసులోని మాటను తెలుపుతూ దేశం లోని, ప్రపంచంలోని సమకా లంలో జరుగుతున్న అన్ని సమస్యలను తట్టి లేపుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆది వారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారా యణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శ్రద్ధగా వీక్షించారు.ఈకార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందునామాజీ ,కౌన్సిలర్ ప్రభాకర్,కే.శ్రీనివాస్,ఉమాకాంత్,తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

## మాగనూరు నుంచి మరో ముగ్గురు అగ్నివీర్ లు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హర్షం







నారాయణపేట మే 31: దేశ సేవలో పాల్గొనేందుకు మరో ముగ్గురు యువకులు మాగ నూరు మండల కేంద్రానికి చెందిన ముదురు యువకులు అగ్నివీర్ లుగా ఎంపికయ్యారు.దాంతో సర్వత్ర వర్షంవ్యక్తం చేస్తు న్నారు. గ్రామ ప్రజలుఅగ్నివీర్ లుగా కేంద్రానికి చెందిన రాకేష్ ,బాలకృష్ణ, గోపాల్ అనే యువకులు ఎంపిక అయ్యారు. ఇప్పటికే గ్రామం నుంచి కొందరు యువకులు సైనికులుగా దేశ సేవలో ఉండగా ఇప్పుడు మరో ముగ్గురు యువకులు దేశానికి సేవ చేసేందుకు ఎంపిక రావడం చాలా ఆనం ద కరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, గ్రామ సర్పంచ్ దండు జనార్దమ్మ హర్షం వ్యక్తం చేశారు. దేశానికి సేవలు చేస్తూ అటు దేశానికి ఇటు గ్రామానికి మంచి పేరు సంపా దించి పెట్టాలని ఈ సందర్భం గా వారు ఆకాంక్షించారు. ఈ ముగ్గురు యువకులను చూసి గ్రామంలోని యువకు లు కూడా దేశ సేవ కోసం కష్టపడి సాధించాలని కోరా రు.తల్లిదండ్రులు వ్యవసా య పనులు చేస్తూ కుమారు లను చదివిపించారు. తల్లి దండ్రుల కష్టాన్ని చూస్తూ పెరి గిన రాకేష్, బాలక్రిష్ణ, గోపాల్ భారతదేశ సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో రాకేష్ బాలకృష్ణ గోపాల్ గత రెండేళ్లుగా మాగ నూర్ లో ఉంటూ శిక్షణ పొందుతున్నారు.ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ జనరల్ డ్యూటీ కేటగిరి ఫలితాల్లో ప్రతిభకనబరిచి వారి స్వప్నా న్ని సాకారం చేసుకున్నారు. అగ్నివీర్ కు ఎంపికైన యువ కులు ను గ్రామ యువకులు , పెద్దలు అభినందనలు తెలిపారు.

## అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

తాసిల్దార్ అబ్దుల్ రహమాన్



నారాయణపేట మే 31: మాగనూరు మండల పరిధి లో ఎలాంటి అను మతులు లేకుండా అక్రమ ఇసుక, మట్టి( మొరం), వండ్రు మట్టి దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించా రు. సెలవు దినాల్లో కానీ రాత్రి వేళలో కానీ అదేవిధంగా అనుమతులు లేకుండా మండలంలో అక్రమ వ్యాపా రం చేస్తున్న వారు వారి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరి కి కూడా అవసరమైన మేరా ఇసుక, మట్టి , ఒండ్రు మట్టి కి ప్రభుత్వపరంగా అనుమతు లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన లబ్ధిదారులు ట్రాక్టర్ ,టిప్పర్ల యజమానులు అనుమ తులు పొందాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయాన్నికి గండి పడే విధంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెచ్చరికలు బెకతార్ చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక అను మతులు పొందుతున్న ట్రాక్ట ర్ యజమానులు నిజమైన లబ్ధిదారులకు ఇసుక సరఫ రా చేయకుండా ఎక్కువ డబ్బులకు బయట వారికి అమ్ముకుంటున్నట్టు సమా చారం వచ్చిందని తెలిపారు. లబ్ధిదారుల కాకుండా ఇసుక పక్క దారి పట్టిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేయడంతో పాటు మరోసారి అట్టి ట్రాక్టర్కు ఇందిరమ్మ ఇంటికి ఇసుక అనుమతులు ఇవ్వబడవని తెలిపారు . ముఖ్యంగా స్థానిక ఎస్ఐ పోలీస్ సిబ్బంది అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వారిని గుర్తించి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

## భజరంగ్ దల్ అధ్యక్షుడిని సన్మానించిన నామాజీ



నారాయణపేట మే 31: నారాయణపేట జిల్లా భజరంగ్ దల్ అధ్యక్షుడు శ్రావణ్ తన జన్మదిన సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా శ్రావణ్ ను నాగురావు నామాజీ శాలువాతో సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతన ఆలయ కమిటీ భవనం ప్రారంభించిన..ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి

-దేవాలయ అభివృద్ధికి అందరి సహకారం అభినందనీయం

-భక్తుల సేవలకు మరింత ఉపయోగపడనున్న నూతన భవనం

-భవన నిర్మాణ దాత చిన్నమైల్ శంకర్ రెడ్డి



పఠాన్ చేరు, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రామచంద్ర పురంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన ఆలయ కమిటీ భవనాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య, భక్తుల హర్షధ్వానాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ద్వారా సమాజంలో సనాతన ధర్మ పరిరక్షణతో పాటు భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించవచ్చని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయ కమిటీ భవనం ద్వారా దేవస్థానం పరిపాలనా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించ బడటంతో పాటు, భక్తులకు అవసరమైన సేవలను అందించేందుకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం సేవలందించిన దాతలు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తుల కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం ఆలయ కమిటీ చేపట్టే సేవా కార్యక్రమాలకు మరింత దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, భవన నిర్మాణ దాత చిన్నమైల్ శంకర్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు నర్సింలు, ఆలయ కమిటీ అధ్యక్షులు యాదగిరి, ఇతర ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వడ్లు రోడ్లపై..అప్పులు రైతు నెత్తిపై

### -మబ్బులు చల్లదనం తెచ్చినా రైతుల గుండెలలో మాత్రం ఆందోళన

-దేశ అభివృద్ధికి పునాది రైతే..అన్నదాతకు అండగా నిలవాల్సిన సమయం ఇదే



హైదరాబాద్, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశంలో ఎన్ని పరిశ్రమలు వచ్చినా, ఎన్ని కంపెనీలు స్థాపించినా, సాంకేతిక రంగం ఎంత అభివృద్ధి చెందినా చివరకు ప్రతి మనిషి ఆకలిని తీర్చేది రైతు పండించిన గింజలే. అందుకే "రైతు లేని రాజ్యం లేదు" అనే మాట అతిశయోక్తి కాదు, అక్షర సత్యం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా రోడ్లపై, కల్లాల వద్ద నిల్వ ఉంచారు. ఇదే సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. కొన్ని రోజులుగా 45 డిగ్రీల వరకు నమోదైన తీవ్ర ఉష్ణోగ్రతల తర్వాత ఆకాశమంతా మబ్బులు కమ్ముకుని ఈదురు గాలులు వీయడం ప్రారంభమైంది. ప్రజలకు ఇది ఉపశమనం కలిగించినప్పటికీ రైతులకు మాత్రం కొత్త ఆందోళనకు కారణమైంది. ఎండలో చెమటోడ్చి పండించిన ధాన్యం వర్షానికి తడిస్తే నాణ్యత దెబ్బతింటుందని రైతులు భయపడుతున్నారు. రోడ్లపై, కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన వడ్లు ఎప్పుడు వర్షం కురుస్తుందోననే భయంతో రైతులు రాత్రింబవళ్లు కాపలా కాస్తున్నారు. ఒకవైపు ప్రకృతి అనిశ్చితి, మరోవైపు బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, పెరిగిన సాగు ఖర్చులు రైతులను మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. రైతు పండించిన ప్రతి గింజ వెనుక అతని కష్టం, కుటుంబ త్యాగం, ప్రకృతితో పోరాటం దాగి ఉంటుంది. విత్తనం నుంచి పంట చేతికొచ్చే వరకు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ దేశానికి అన్నం పెడుతున్న రైతు పరిస్థితి నేటికీ ఆందోళన కరంగానే ఉంది. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. వ్యవసాయం బలపడితేనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.ప్రభుత్వాలు రైతులు నిల్వ ఉంచిన ధాన్యాన్ని అత్యవసరంగా కొనుగోలు చేసి, వర్షాల వల్ల నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. అవసరమైన చోట టార్పాలిన్లు, గిడ్డంగులు, రక్షణ ఏర్పాట్లు కల్పించి రైతుకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నాయి. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు గౌరవం, భద్రత, ఆర్థిక స్థిరత్వం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత. జయహో రైతన్న.. జయహో భారతమాత!అన్నదాత సుఖీభవ!

## త్యాగాల పునాదులు మావి.. అబద్ధాల చరిత్ర కాంగ్రెస్‌ది..గూడెం మహిపాల్ రెడ్డి

-ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యం..పఠాన్ చేరు లో 9 డివిజన్ లలో క్లీన్ స్వీప్ చేసాము



పఠాన్ చేరు, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, వాటిని అమలు చేయకుండా అబద్ధాల పాలన కొనసాగిస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని 9 డివిజన్ లలో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి, రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేపడతామని ప్రకటించారు. ఆదివారం పటాన్చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు పటాన్చెరు ప్రజలు గులాబీ జెండాను ఆదరిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు అభివృద్ధి, సంక్షేమంలో పటాన్చెరును అగ్రస్థానంలో నిలిపామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఇండ్ల కూల్చివేతలు, రైతుల రోదనలు, నిరుద్యోగుల ఆక్రందనలు పెరిగాయని విమర్శించారు. హైడ్రా చర్యలతో పేదల జీవనోపాధి దెబ్బతింటోందని, ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పటాన్చెరు పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో స్థానికులకు 10 శాతం కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పటాన్చెరు బీఆర్ఎస్‌కు కంచుకోట అని, ఎమ్మెల్యే జీఎంఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వ నమోదు సాధిస్తామని తెలిపారు. డిజిటల్ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత త్రాగునీటి బోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



వైరా :లోకల్ గైడ్ : వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్ట్ గా లక్షరూపాయలతో వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు.రైతులు, రైతు కూలీలు మరియు గ్రామీణ ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పుణ్యపురం గ్రామ పరిధిలో ఉచిత త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేశారు.ఈ బోర్ ద్వారా పుణ్యపురం, ముద్దునూరు, కేశవాపురం తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.త్రాగునీటి బోరును ప్రారంభించి అనంతరం . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆయన మాట్లాడుతూ, పుట్టినరోజుల పేరుతో అనేక మంది అనవసర ఖర్చులు చేస్తుంటారని, అయితే డాక్టర్ కాపా చంద్రకళ ప్రజలకు ప్రత్యక్షంగాఉపయోగపడే విధంగా త్రాగునీటిబోర్‌నుఏర్పాటుచేయడంఅభినందనీయమనికొనియాడారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు మరియు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీ రాందాస్ నాయక్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు మరియమ్మ కృష్ణనాగేశ్వరరావు, మచ్చాబుజ్జి, మట్టూరునాగేశ్వరరావులగడపాటి ప్రభాకరరావు, ఉండ్రు శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, పుల్లారావు లగడపాటి శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు

## నవ శకం మదిర నియోజకవర్గ, కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఫౌండర్,,,,మేకల రమేష్

నవ శకం మధిర నియోజకవర్గ, కార్యాలయాన్ని మధిర పట్టణంలో ప్రారంభించడం జరిగింది


,నవ శకం కార్యాచరణ, ప్రకటించడం జరిగింది






మధిర :లోకల్ గైడ్ :మధిర నియోజకవర్గం లో ఉన్న అన్ని మండల కేంద్రాలలో నవ శకం కార్యాలయాలు ,ప్రారంభిస్తాం మధిర నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో నవ శకం కమిటీలను, ఏర్పాటు చేస్తాం మధిర నియోజకవర్గంలో ఉన్న, అన్ని,గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తాం నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాంపేదరికంలో ఉన్న విద్యార్థులకు మా వంతు ఎంతో కొంత సహాయం చేస్తాం వైద్య పరంగా పేదరికంలో ఉన్న వారికి ఎంతో కొంత ఆర్థికంగా సహకరిస్తాం ప్రతి మండల కేంద్రంలో ఉన్న నవ శకం కార్యాలయంలో, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తాం ప్రతి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచులకు, సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం,ప్రతి మండలంలో గెట్ టుగెదర్లు ఏర్పాటు చేస్తాం ముఖ్యంగా విద్యా మరియు వైద్య పరంగా ప్రజలకు సహాయకంగా ఉంటాం ఈ,కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

## సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా మరిపాక మురళీ బాధ్యతల స్వీకరణ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 31: సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా మరిపాక మురళీ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా రెండున్నరేళ్ల పాటు సమర్థవంతంగా సేవలందించిన ఆయన బదిలీపై సిద్దిపేటకు వచ్చారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన పోలీసు సేవలను అందించాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఇన్‌స్పెక్టర్ మరిపాక మురళీ తెలిపారు. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు సత్వర సేవలు అందేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## పోతారెడ్డిపేట జాతీయ రహదారిపై రైతుల నిరసన జ్వాలలు.. వడ్ల కొనుగోళ్లలో ఇబ్బందులపై ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 31: వడ్ల కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలకు నిరసనగా రైతులు పోతారెడ్డిపేట జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. రైస్ మిల్లర్లు కాంటా పూర్తయిన వడ్లను కూడా దించుకోకుండా, తరుగుల పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆరోపించారు.వడ్లను కొనుగోలు చేయకుండా తిరిగి తీసుకెళ్లాలని బెదిరిస్తున్నారని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం పెద్ద వ్యాపార వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతాంగానికి అన్యాయం చేస్తోందని నిరసనకారులు విమర్శించారు.ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల వడ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న రైస్ మిల్లర్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రైతాంగ గోడును ప్రభుత్వం వెంటనే గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆందోళనకారులు విజ్ఞప్తి చేశారు.

## ఎడ్యుకేషన్ ఫెయిర్ విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగే వేదిక: హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 31:సిద్దిపేట పట్టణంలోని శివమ్స్ గార్డెన్‌లో నిర్వహించిన రీజినల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎడ్యుకేషన్ ఫెయిర్ అనేది కేవలం ప్రదర్శన మాత్రమే కాదని, విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగే వేదికగా, భవిష్యత్ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్ రావు అన్నారు.విద్య అనేది జీవితానికి పునాది అని, విద్య ద్వారానే జ్ఞానం, నైపుణ్యాలు, సమాజంలో మంచి విలువలు పొందగలమని పేర్కొన్నారు.సిద్దిపేటలో తొలిసారిగా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన తర్వాత భవిష్యత్ విద్యా అవకాశాలపై అనేక మంది విద్యార్థులు సందిగ్ధంలో ఉంటారని, అలాంటి వారికి ఈ ఫెయిర్ సరైన మార్గదర్శకత్వం అందిస్తుందని చెప్పారు.ఉన్నత విద్య, విదేశీ విశ్వవిద్యాలయాలు, కొత్త కోర్సులు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఎడ్యుకేషన్ ఫెయిర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేటి ప్రపంచంలో కొత్త సాంకేతికతలు, కొత్త అవకాశాలు వేగంగా వస్తున్నాయని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.రీజినల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ విజ్ఞానాన్ని పంచే ఉత్సవమని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదిక అని పేర్కొన్నారు. జిల్లా యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్‌కు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన వివిధ విద్యాసంస్థల స్టాల్స్‌ను సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, విద్యావేత్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలి

. -- బొట్ల కార్తీక్ (ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు



వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :-నేడు వాజేడు మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఉప సర్పంచ్ ల ఫోరం ములుగు జిల్లా నాయకులు పూనెం రాజేశ్వరి ఆధ్వర్యంలో వాజేడు మండల స్థాయి ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఉప సర్పంచ్ ల ఐక్యతకు క్షేత్ర స్థాయిలో ఉప సర్పంచ్ ల సంఘం నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఈ సందర్భంగా కార్తీక్ పిలుపునిచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ ల ఫోరం వాజేడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .మండల అధ్యక్షులుగా వాజేడు గ్రామ ఉప సర్పంచ్ మందపాటి సుబ్బరాజు గా మండల ఉపాధ్యక్షులు గా అయ్యవారి పేట ఉప సర్పంచ్ కాళేశ్వరపు సర్వేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శిగా పుసురు గ్రామ ఉప సర్పంచ్ జనగాం లక్ష్మణ రావు కోశాధికారిగా మురుమూరు గ్రామ ఉప సర్పంచ్ కుంజా సుజాత ని నియమించినట్లు జిల్లా నాయకులు పూనెం రాజేశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో వాజేడు మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నార.

## ఇన్నాళ్లకు ఒక్కడొచ్చాడు. డివిజన్ పై బలమైన పట్టు

ఎన్నికల హామీలు ఎన్నికలకు ముందే పరిష్కారం

ప్రజా నాయకుడు వచ్చాడంటూ జనం ప్రశంసలు

యువకులకు ఆశా కిరణంగా మారుతూ.. వారిలో చైతన్యాన్ని పెంపొందిస్తూ ముందుకు

జాలిగం రాకేష్ కు రోజు రోజుకు పెరుగుతున్న మద్దతు



కుత్బుల్లాపూర్ మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి)కాలనీలు బస్తీలు యువత సమస్యలుప్రజల కష్టాలు ఎన్నో ఏళ్లుగా వినేవాళ్లు ఉన్నారు కానీ పట్టించుకునేవాళు మాత్రం కనిపించలేదు.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులతో విసిగిపోయిన ప్రజలకు ఇప్పుడు ఒక యువ నాయకుడు ఆశాకిరణంగా మారుతున్నాడు.ప్రజల మధ్యే తిరుగుతూ.సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ. నేనున్నాను అంటూ అండగా నిలుస్తున్న పేరు బిఆర్ఎస్ యువ నేత జాలిగం రాకేష్,ఎన్నికలు ఇంకా దూరంలో ఉన్నా.ఎన్నికల హామీలను ఇప్పటినుంచే అమలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.తెలంగాణ ఉద్యమ సమయంలో గల్లీ గల్లీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్న రాకేష్... ఉద్యమ స్ఫూర్తిని సేవా మార్గంగా మార్చుకుని ఇప్పుడు ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నాడు.ప్రతిరోజూ కాలనీలు, బస్తీలు, గల్లీలు పర్యటిస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.అన్నా మీ సమస్య నా బాధ్యత అంటూ ముందుకు సాగుతున్న తీరు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది.రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, యువత సమస్యలు, పేద కుటుంబాల కష్టాలు... ఏ అంశమైనా వెంటనే స్పందిస్తూ ప్రజల మనిషిగా నిలుస్తున్నాడు. కాలనీల్లోకి వెళ్లిన ప్రతి చోట... 'ఇన్నాళ్లకు మాకు నిజమైన ప్రజా నాయకుడు దొరికాడు" అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఎక్కడ చూసినాఎవరి నోట విన్నా ఒక్కటే మాట వినిపిస్తోంది.ప్రజల మధ్యే ఉండే నాయకుడు... జాలిగం రాకేష్ దాశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారాల కోసం ఎదురు చూడకుండా... సొంత నిధులతో పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఎక్కడ సమస్య ఉందో అక్కడ రాకేష్ కనిపిస్తున్నాడనే మాట ఇప్పుడు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.ప్రజల మనిషికి మా మద్దతు..నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన రాకేష్... ప్రజల బాధ ఏంటో అర్థం చేసుకునే నాయకుడని స్థానికులు చెబుతున్నారు. "ఇలాంటి వ్యక్తికి మద్దతిస్తే రేపు మన సమస్యలను నేరుగా అడిగి నిలదీయగలం" అంటూ ప్రజలు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారు.ప్రతి యువకుడు సమాజానికి ఉపయోగపడేలా..ప్రత్యేకంగా యువతలో జాలిగం రాకేష్ కు భారీ ఆదరణ పెరుగుతోంది. రాజకీయాల్లో యువతకు అవకాశాలు కల్పించాలని... ప్రతి యువకుడు సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని ప్రోత్సహిస్తున్న తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రజలతో కలిసి నడుస్తూ... ప్రజల కోసం పోరాడుతూ... ప్రజల మధ్యే జీవిస్తున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్నాడు.మూడు డివిజన్లలో బలమైన నేతరానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేట ప్రజల ఆశీర్వాదం కోరుతున్న రాకేష్కు ఇప్పటికే పలు డివిజన్లలో విశేష ప్రజాభిమానం లభిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మూడు డివిజన్లలో బలమైన పట్టు సాధించాడనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అన్ని మతాల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



ఖమ్మం/ కూసుమంచి :లోకల్ గైడ్ :మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్ళు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు. ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క- సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు.గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా




పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యపుష్కరాలను ఏటీఎంగా మార్చుకున్న దుద్దిళ్ల కుటుంబం: పుట్ట మధూకర్ ధ్వజం

పుష్కర ఏర్పాట్లకు కేటాయించిన రూ.30 కోట్ల నిధులు స్వాహా

కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దిగజార్చుతున్న దుద్దిళ్ల దంపతులు

40 లక్షల భక్తులు అంటు ప్రచారం చిరువ్యాపారుల పొట్టగొట్టారు

గోదావరి పుష్కరాల్లోనైనా దోపిడీ ఆపి, ప్రాంత ప్రతిష్ట పెంచాలి

మీడియా సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపణలు



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి)అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే సరస్వతీ అంత్య పుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంగా ఉపయోగపడుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. మహదేవ్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పుట్ట మధూకర్ - శైలజ దంపతులు పుష్కర స్నానం ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



### ఆర్టీఐ వివరాలు ఎందుకు దాస్తున్నారు?

కాళేశ్వర క్షేత్రంలో గతంలో నిర్వహించిన ఆది పుష్కరాల్లో ఏ ధోరణి అవలంబించారో, అదే ధోరణిని అంత్యపుష్కరాల్లోనూ కొనసాగిస్తున్నారని మధూకర్ మండిపడ్డారు. ఆది పుష్కరాల నిధుల ఖర్చుపై తాము సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ ) ద్వారా వివరాలు కోరితే ప్రభుత్వం లెక్కలు చూపించడం లేదన్నారు. దేవాదాయ శాఖ ఎంత డబ్బు వెచ్చించిందని అడిగితే, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఉన్నాయంటూ సమాచారాన్ని దాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ఆస్తులు, నిల్వల వివరాలు చెప్పకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాల్లో ఉంది కానీ, చేసిన ఖర్చులను దాచాలని ఎక్కడా లేదన్నారు. ఆడిట్ లేని డబ్బును నొక్కేయవచ్చునేదే వారి ఆలోచన అని విమర్శించారు. దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఉన్న మంత్రి సతీమణి శైలజారామయ్యర్ ఇక్కడి నిధులను ఏ విధంగా కాజేయాలనే ఆలోచనలోనే ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు."ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం, పైగా అధిక మాసం కావడంతో హిందువులు ఈ మాసంలో పూజలు, పుణ్యస్నానాలు చేయరని వారికి తెలుసు. అయినా రూ.30 కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా స్పష్టమవుతోంది. ఇక్కడ వేసిన టెంట్లు, షామియానాలకు ఆడిట్ ఉండదు కాబట్టే వివరాలు చెప్పడం లేదు.-- పుట్ట మధూకర్

### చిరువ్యాపారుల పొట్టగొట్టారు..

అంత్య పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వస్తారని గొప్పగా ప్రచారం చేయడంతో, చిరు వ్యాపారులు ఏదో కొంత ఆదాయం వస్తుందని పెద్ద ఎత్తున అప్పులు చేసి సామాగ్రి తెచ్చుకున్నారని మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పటివరకు భక్తులు రాక 5 శాతం కూడా వ్యాపారం జరగక వారు తలలు పట్టుకుంటున్నారన్నారు. స్థానిక ప్రజలు ఆర్థికంగా క్షీణించిపోయేలా అధికార పక్షం వ్యవహరిస్తోందని అసహనం వ్యక్తం చేశారు.

### విఐపీలకే ప్రాధాన్యత.. సామాన్యులకు నరకం!

పుష్కరాల్లో విఐపీలకు కల్పించిన సౌకర్యాలు సామాన్య భక్తులకు కల్పించలేదని పుట్ట మధూకర్ విమర్శించారు. విఐపీలు వస్తున్నారంటే సామాన్యులను గంటల తరబడి వేచి చూసేలా చేస్తున్నారని, మొదటి రోజే హైదరాబాద్ నుంచి మంథని బస్టాండ్‌కు వచ్చిన భక్తులు బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కేవలం నోట్లు దండుకోవడానికే షోపుటప్‌లు చేస్తున్నారని, సాయంత్రం వేళల్లో లైటింగ్ పెట్టి హడావుడి చేస్తున్నారే తప్ప, ఇప్పటివరకు సరస్వతీ అమ్మవారి మండపం పూర్తి చేయలేదని, రోడ్డు పనులు కూడా కాలేదని ఎండగట్టారు.

### దేవుడి వద్ద కూడా దోపిడీయా?

భార్యాభర్తలు కాళేశ్వరాన్ని ఏటీఎంలా మార్చుకుని వేల కోట్లు సంపాదిస్తున్నారని, ఎన్నికలు వస్తే నోట్ల సంచుల కోసం ఇలాంటి దోపిడీలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. ఆఖరుకు దేవుడి వద్ద కూడా దోచుకుంటూ కాళేశ్వరం ప్రతిష్టను దిగజార్చుతున్నారని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ అని చెప్పుకునే వాళ్లు, ఆర్టీఐ పెట్టినా సమాధానం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

### గోదావరి పుష్కరాలకైనా మారండి..

వచ్చే ఏడాది గోదావరి మహా పుష్కరాలు రాబోతున్నాయని, అప్పటికైనా దుద్దిళ్ల దంపతులు ఈ దోపిడీని ఆపాలని మధూకర్ డిమాండ్ చేశారు. "మేము ఈ మట్టిలో పుట్టాం, ఈ ప్రాంతంతో మాకు బంధం ఉంది. అందుకే ఇక్కడి ఆలయాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం. 40 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు దుద్దిళ్ల కుటుంబానికి అధికారం ఇచ్చారు. ఆలయాలను అభివృద్ధి చేయాల్సింది పోయి, వాటిని నిర్వీర్యం చేయడం దౌర్భాగ్యం" అని పుట్ట మధూకర్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్: తుమ్మల

ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్‌టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. ఈ సందర్భంగా రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (×హీూ) ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా,

శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ నీరజ, తుమ్మల యుగంధర్ కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు

మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో ఎండి.ఇలియాస్ షరీఫ్ కు కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ కల్పించాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్ష

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న యువనేత



సైబరాబాద్, మే 31. (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ ఉమ్మడి డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువనేత ఎం.డి. ఇలియాస్ షరీఫ్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎండి.ఇలియాస్ షరీఫ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో దశాబ్దాల అనుబంధం ఉంది. ఆయన తండ్రి యాకుబ్ షరీఫ్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో సత్సంబంధాలు ఉండేవి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇలియాస్ షరీఫ్ చిన్న వయస్సులోనే రాజకీయాలలో ప్రవేశించి ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై పార్టీ బలోపేతానికి కృషి చేశారు.కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు నిత్యావసర సరుకులు, మందులు అందజేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాను కరోనా బారిన పడిన సమయంలో కూడా ప్రజా సేవను విస్మరించకుండా సహాయక చర్యలను కొనసాగించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతిపత్రాలు అందిస్తూ ప్రజల తరఫున పోరాడారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పటికీ ఎన్నికల బరిలో నిలిచి పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా ప్రజల మధ్య ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. మియాపూర్ పరిధిలోని కాలనీలు, బస్తీలు, స్లమ్ ప్రాంతాలలో ప్రజలతో మమేకమై విశేష ఆదరణ పొందారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి. మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎం.డి.ఇలియాస్ షరీఫ్‌కు రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

## జీతాలనుంచి 1.5 శాతం కట్ చేయడం దారుణం రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలు సరికాదు

### పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి



నారాయణపేట మే 31:రాష్ట్రం లోని ఏ ఒక్క ఉద్యో గ, ఉపాధ్యాయ సంఘ నాయకునికి తెలియకుండా ఈ నెల జీతం నుండి హెల్త్ కార్డులకు అప్లోడ్ చేసిన వారికి, చెయ్యని వారికి, భార్యభర్తలు ఇద్దరికీ ఒక్క మాటలో చెప్పాలి అంటే ఉద్యోగం ఉన్న ప్రతి వ్యక్తి నుండి బేసిక్ నుండి 1.5శాతం కట్ చేయడం అత్యంత దారుణమని నారాయణపేట జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇది ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తు న్న నిరంకుశత్వ నిర్ణయం అని బావిస్తున్ననన్నారు. ఇక ఎంత మాత్రం ఊపే క్షించేది లేదు అని అన్నారు.ఎలాంటి విదివిధానాలు లేకుండా, ఎవరికీ చెప్పా పెట్టకుండా మా అమౌంట్ ను మా జీతం నుండి కట్ చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. ఇప్పుడే ఇలా ఉంటే భవిష్య త్తు లో ఇంకా ఎట్లా ఉంటాదో ఊహించుకుంటేనే భయం వేస్తుందన్నారు. అందుకే అన్నీ పూర్వపరాలు పరిశీలిం చి ఎమ్మెల్సీ,రాష్ట్ర శాఖ తో సంప్రదించి జే ఏ సి కట్టుబాట్ల నుండి, అవసరం ఐతే ఈ ఎచ్ ఎస్ నుండి కూడా బయటకు రావడానికి వెనుకాడ బోమని తెలిపారు. వేల మంది ఉపాధ్యాయ మిత్రులు ఫోన్ లు చేస్తు న్నారు.సంయమనం పాటిం చండి. ప్రస్తుతం మా పరిస్థితి కూడా మీకు లాగే ఉందనీ సర్దిచెబుతున్నామని అన్నారు. అన్నింటికీ రేపటి లోగా రాష్ట్ర ప్రభుత్వం ఏమి సమాధానం ఇస్తుందో చూసి మన సత్తా ఏమిటో ప్రభుత్వా నికి చూపిద్దాం అన్నారు. మన ఒక్క రూపాయ కూడా ఎవరు ఏదో వంక బెట్టి దోచుకోకుండా కాపాడే బాధ్యత పి ఆర్ టి యు సంఘం తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు.ఆర్థిక శాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ఒంటెద్దు పోకడ లతో నిర్ణయాలు తీసుకో వడం సరికాదు అని అన్నా రు.సంయమాన్ని వారు వేరే విధంగా అనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా ఆర్థిక శాఖ అధికా రులను ప్రభుత్వాన్ని అవసరమైతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజే ప్రభుత్వం మీద మన నిరసనను తెలియజేద్దాం అని అన్నారు .రేపటి సాయంత్రం వరకు రాష్ట్ర శాఖ ఆదేశాల కొరకు వేచి చూద్దాం లేనిపక్షంలో ఉద్యమం నారాయణపేట జిల్లా నుండి ప్రారంభిస్తాం అని తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ పై సి ఎం వ్యాఖ్యలు అనుచితం కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట మే 31:స్వయం ప్రతిపత్తి కలిగిన దేశ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ పై రాష్ట్ర ముఖ్యమంతి అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ అన్నారు.శనివారం ఉట్కూర్ లోబి బిజేపి నాయకులు దొబ్బలి హనుమంతు, మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్,ఉట్కూర్ గ్రామ సర్పంచ్ రుక్మిణి భరత్ కుమార్ లతో కలిసి విలేకరులతో మాట్లాడి నారు.సి ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం ఎస్ఐఆర్ విషయంలో సమీక్షిస్తూ భారతీయ జనతా పార్టీ తమ వ్యతిరేక ఓట్లను తొలగించడానికి ఎస్ఐఆర్ ను నడుపుతున్నారని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి మనుషులు ఈ విధంగా మాట్లాడడం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులను జిల్లా కలెక్టర్లను తప్పుదోవ పట్టించ డానికి ఉద్దేశించి మాట్లాడు తున్నట్లు అనిపిస్తుందని అన్నారు. వారు కల్లుండి చూడలేని కబోధుల లాగా దాదాపు 70శాతం సమగ్ర ఓటర్ లిస్ట్ సవరణ కార్యక్ర మం పూర్తయిన దశలో మిగి లిన సవరణ కార్యక్రమంలో మన రాష్ట్రం తో పాటు కర్ణా టక దక్షిణ రాష్ట్రాలు ఉండడం ఈ సందర్భంగా వారు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లను ఎన్నికల కమిషన్ అధికారులను ఉద్దేశించి సమీక్ష పేరిట ఎస్ఐఆర్ పైన నీలి నీడలు వ్యాపించే విధంగా మాట్లాడడం విచారకరమని అన్నారు. వారిని పక్కదారి పట్టించి ఉన్న దొంగ ఓట్లను కొన సాగించడం,కొత్తగా దొంగ కోట్లను చేర్పించడం కోసం కుటిల యత్నాలనీ అన్నారు.ఇటీవల కాలంలో అస్సాం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో తీసివేయబడిన అక్రమ చొరబాటు దారుల ప్రయాణం మన తెలంగాణ కర్ణాటకలో దారి పట్టిన విషయం మనకు అందరికీ తెలిసిందేనని వారికి సహకరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మాటలు తెలియజేస్తున్నాయని అన్నారు.ఈ ప్రభుత్వ కుట్రల ను సాగనీయకుండా బూత్ లెవెల్ ఏజెంట్లు జాగ్రత పడి ఎస్ ఐ ఆర్ సమగ్రంగా జరిగేలా కృషి చేయాలని కోరారు.


## స్కూల్ అసిస్టెంట్ వంగూరు నారాయణ పదవి విరమణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 31. (లోకల్ గైడ్)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద సూరారం లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వంగూరు నారాయణ యాదవ్ ఉద్యోగవిరమణ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మామిడి సైదులు అధ్యక్షతన అభినందన సభను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై నారాయణ యాదవ్ సేవలను కొనియాడుతూ వారు గత 30 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా ఇటు యాదవ ఉద్యోగుల సంఘానికి గౌరవాధ్యక్షులుగా, బీసీ ఉద్యోగుల మరియు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘాలకు అధ్యక్షులుగా కొనసాగుతూ సమాజంలోని అన్ని వర్గాల ఉద్యోగులకు వారికి సేవలందించడం గొప్ప విషయమని ప్రశంసించారు.అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో నల్లగొండ జిల్లాలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘాన్ని స్థాపించి తెలంగాణ కోసం పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుడని మునుముందు కూడా మరింత స్ఫూర్తితో సామాజిక సేవలో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే విజయ్ కుమార్, సత్య బాబు, జ్ఞానేశ్వర చారి, రమేష్, వి .యాదగిరి ,పద్మ సర్పంచ్ జానమ్మ కృష్ణయ్య, ఉపసర్పంచ్ అరుణ రామకృష్ణ బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మిర్యాల యాదగిరి,బెల్లి నాగరాజు యాదవ్, చీర పంకజ్ యాదవ్ ,పిల్లి రామరాజు యాదవ్ గుండె వెంకటేశ్వర్లు ,లోడంగి గోవర్ధన్ యాదవ్, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, బొబ్బల గోపాలకృష్ణ యాదవ్ కే పర్వతాలు అల్లి వేణు యాదవ్ గటిగుర్ల సత్యం యాదవ్ చెల్లెల సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ యాక్ట్-30 అమలు... నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

### జిల్లా ఎస్పీ నితికా పంత్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ యాక్ట్30 అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సజావుగా,ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చడం,ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు.పోలీస్ యాక్ట్-30 నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుత వాతావరణం నెలకొనేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు.

## గజ్వేల్‌కు వరాల జల్లు..పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి వివేక్ వెంకటస్వామి

### 11.09 కోట్ల కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ?2.56 కోట్ల మెగా బస్ ప్రయాణ ప్రాంగణము ప్రారంభం



గజ్వేల్ (లోకల్ గైడ్) మే 31:ఆదివారం గజ్వేల్ సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడంతో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణంలో రూ.2.56 కోట్ల వ్యయంతో నిర్మించిన మెగా బస్ బేను ప్రారంభించారు .గజ్వేల్ నియోజకవర్గంలో సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన 1,053 మంది కళ్యాణలక్ష్మి, 56 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులకు మొత్తం రూ.11.09 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించడం ద్వారా విద్యను బలోపేతం చేస్తున్నామని, త్వరలో ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కూడా ఈ సదుపాయం కల్పిస్తామని తెలిపారు.గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించనున్నట్లు వెల్లడించారు. వైద్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి, శిక్షణతో పాటు నెలకు రూ.2,000 స్టైఫెండ్ అందిస్తున్నామని వివరించారు. జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందని, ఇప్పటికే వేలాది ఇళ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో నియోజకవర్గానికి అదనంగా 2,500 ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడుతూ, ఈ రబీ సీజన్‌లో అంచనాలకు మించి 30 శాతం అధిక దిగుబడి రావడంతో కొన్ని సమస్యలు తలెత్తాయని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణంలో రూ.2.56 కోట్ల వ్యయంతో నిర్మించిన మెగా బస్ బేను మంత్రి ప్రారంభించారు. ఈ బస్ బే ద్వారా ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీఓ చంద్రకళ, మున్సిపల్ చైర్‌పర్సన్ చందన, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు: గాంధారి నరేందర్ రెడ్డి



తొగుట, (లోకల్ గైడ్) మే 31: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోందని దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి అన్నారు.తొగుట మండలంలోని పెద్దమసాన్‌పల్లి గ్రామంలో మెట్టు స్వామి-రేణుక దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులు గాంధారి నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగుల సాయి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, డైరెక్టర్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కూచి మైపాల్ రెడ్డి, యెన్నం భూపాల్ రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోచమ్మకు బోనాలు సమర్పించిన క్యాతనపల్లి చైర్‌పర్సన్



రామకృష్ణాపూర్ (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ఆర్కె1సుభాష్ నగర్‌లోని నూతన పోచమ్మ గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి ఆలయాన్ని సందర్శించారు.అనంతరం పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సతూరి కుమార్,మామిడి గోపి,నక్క వెంకటస్వామి,అలుక పున్నం,మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి,కుమార్,బిఆర్ఎస్ యూత్ నాయకులు కడగొండ సాయికుమార్,మణి కుమార్,పలువురు మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ



'లోకల్ గైడ్ ' ఖమ్మం'నాయకుడు శ్రీ జావేద్ గారి సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఖమ్మం నగర టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ పగడాల నాగరాజు మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ మాజీ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు రవి కిరణ్ మహమ్మద్ ఇషాక్ , అరెంపుల వీరభద్రం గారు, జమీల్ గారు తదితరులు పాల్గొని శ్రీ జావేద్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జావేద్ సేవలను స్మ రిం చుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి. రైతులకు అందుబాటులో ఎరువులను,విత్తనాలను ఉంచాలి.

### తెలంగాణ రైతు సంఘం డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 31 .(లోకల్ గైడ్) తెలంగాణ రైతు సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం నల్లగొండ లో దొడ్డి కొమురయ్య భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీ రేపల్లి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో పోసి సుమారుగా 45 రోజుల నుండి 60 రోజులు వేచి చూసి తీరా కంటా లేసిన తర్వాత తరుగు పేరుతో,తాలు పేరుతో రైతుల నడ్డి విరిచే విధంగా మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల్ల నిర్వాహకులు రైతులను దోపిడీ చేసిన విధానం అందరికీ తెలిసిందే అన్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాల్లో దాన్యపురాశులు ఉన్నాయి ఈ ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే రోహిణి కార్తె సగం అయిపోయినది ఇంకా వారం రోజుల్లో మృగశిర కార్తె ప్రారంభం అవుతున్నప్పటికీ రైతులకు అందుబాటులో ఎరువులను, విత్తనాలను ఉంచకపోవడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇంత ఇబ్బంది పెట్టడం పట్ల , కొనబోతే కొరవి అమ్మ పోతే అడవి అన్న చందంగా ఉన్నదని ప్రభుత్వ తీరును విమర్శించారు. గత రభి సీజన్, రాబోయే ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనేకమంది రైతులు నిరక్షరాస్యులు ఉండడం అనేకమందికి చిన్న సెల్లులు ఉండడం వల్ల ఇంకా కొన్ని గ్రామాలలో నెట్వర్క్ రాకపోవడం వలన యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవడం సాధ్యం కావట్లేదని వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ ను రద్దుచేసి రైతులకు సకాలంలో ఎరువులను విత్తనాలను సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కిసాన్ యాపు, యూరియా యాప్ ల విషయంలో ఈ యాప్ లని రద్దు చేసేంతవరకు పోరాటం నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై రైతులను తిరగబడే రోజులు వస్తాయని అన్నారు.ఈ సమావేశంలో మహిళ రైతు కన్వీనర్ కందాల ప్రమీల జిల్లా నాయకులు బండ శ్రీశైలం రాగిరెడ్డి మంగారెడ్డి నన్నూరు వెంకటరమణారెడ్డి చాపల మారయ్య దేవి రెడ్డి అశోక్ రెడ్డి నలపరాజు సైదులు, సాగర్ల మల్లేష్ దొంగరి వెంకన్న పెంజర్ల కృష్ణ పెంజర్ల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో భారీ సభ

### -'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ-జనసేన సాధక్ సమ్మేళనం'కు విస్తృత ఏర్పాట్లు



శేరిలింగంపల్లి, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ- జనసేన సాధక్ సమ్మేళనం" విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాయి. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, యువజన నాయకులు, అభిమానులు హాజరు కానున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధి, యువత ఉపాధి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ వంటి అంశాలపై జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణను ఈ సభ ద్వారా ప్రజలకు వివరించనుంది. తెలంగాణ అభివృద్ధికి జనసేన పార్టీ దృక్పథం, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోనున్న చర్యలు, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలపై పార్టీ సంకల్పాన్ని సభలో ప్రకటించనున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి కూడా పెద్ద ఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర నవ నిర్మాణానికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 2న జరిగే ఈ మహాసభ తెలంగాణ రాజకీయాలలో కొత్త దిశను నిర్దేశించే వేదికగా నిలుస్తుందని, పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యలపై మరింత బలమైన ఉద్యమాలకు శ్రీకారం చుడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సభలో మార్గనిర్దేశనం చేయనున్నారని తెలిపారు.

## ఋష్యమూక బాలాజీ పర్వతం గిరిప్రదక్షిణలో మున్సిపల్ చైర్‌పర్సన్



రామకృష్ణాపూర్ (లోకల్ గైడ్)పవిత్ర ఋష్యమూక బాలాజీ పర్వతం గిరిప్రదక్షిణ మహోత్సవంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి ఆదివారం భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రజలందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అదేవిధంగా రాష్ట్రం,జిల్లా,క్యాతనపల్లి ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులతో కలిసి ఆమె పర్వత ప్రదక్షిణ నిర్వహించి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ పవిత్ర క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు గోవింద నామస్మరణల మధ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో బొక్కలగుట్ట సర్పంచ్ మాసు శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత,శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కడారి జీవన్,మాజీ కౌన్సిలర్లు పోలం సత్యనారాయణ,అలుగల సత్తయ్య,ఆలయ కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదే లక్ష్యం..
## 'అమ్మ మాట -- అంగన్వాడీ బాట' కార్యక్రమం నిర్వహణ




కోహెడ (లోకల్ గైడ్) మే 31: సిద్దిపేట జిల్లాలోని కోహెడ మండలం శనిగరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన 'అమ్మ మాట -- అంగన్వాడీ బాట' కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారుల నమోదును పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే 'అమ్మ మాట -- అంగన్వాడీ బాట' అని శనిగరం గ్రామ సర్పంచ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మూడేళ్లు నిండిన అర్హులైన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారి అంగన్వాడీ సేవలను పొందేలా తల్లులు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ గరిక బుచ్చయ్య, అంగన్వాడీ టీచర్లు బి. సుజాత, అనసూర్య, గణేష్‌బాయి, ఎం. సుజాత, ఏఎస్ఐ కనుకయ్య, ఆర్ఐ ఎల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ మల్లేశం, కార్యదర్శి చంద్రం, హెల్పర్లు, వార్డు సభ్యులు, సీఏలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### తాగునీరు రహదారులు
## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయంకి వినతిపత్రం



మణుగూరు : లోకల్ గైడ్ :మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం గ్రామ ప్రతినిధులు, నాయకులు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. గ్రామంలో రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, డ్రైనేజీ మరియు ఇతర ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. వారి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుతారి కృష్ణ, మహిళా నాయకురాలు షేక్ పర్వీన్, దొడ్డి రాము, ముప్పారపు రాము, జనగం సాయి, వేమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్న ఆలయానికి
## ఏసీ విరాళం అందించిన జడ్జి ఎన్. సంతోష్ కుమార్



కొమురవెల్లి (లోకల్ గైడ్) మే 31: భక్తుల సౌకర్యార్థం కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయానికి ఏసీ (ఎయిర్ కండీషనర్)ను విరాళంగా అందజేసినట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఎఫ్ఏసీ కార్యదర్శి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిద్దిపేటకు చెందిన ఎన్. సంతోష్ కుమార్ తెలిపారు.ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించిన ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించేందుకు తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన ఏసీని ఆలయ అధికారులకు అందజేశారు. భక్తుల సౌకర్యం కోసం ఈ చిన్న ప్రయత్నం చేశానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఎన్. ప్రియాంక, తల్లి విజయలక్ష్మి, కుమారులు ఆర్యన్, వివాన్ పాల్గొన్నారు. ఆలయానికి విరాళం అందించి భక్తుల సంక్షేమానికి తోడ్పాటునందించినందుకు ఆలయ అధికారులు ఎన్. సంతోష్ కుమార్ మరియు ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలు సవరించి
## రైతుకు గిట్టుబాటు కలిగే విధంగా ధరలు నిర్ణయించాలి.

రైతు సంఘం, ఏ ఐ కె ఎస్ , రైతు కూలి సంఘం,బహుజన రైతు కూలి సంఘం, తెలంగాణ రాష్ట్రరైతు సంఘం నాయకుల డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 31. (లోకల్ గైడ్). నల్లగొండ బస్టాండ్ సమీపంలోని సుభాష్ విగ్రహం దగ్గర ఎం ఎస్ పి జివో ప్రతులను ఆదివారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం, ఏఐకేఎస్ , రైతు కూలి సంఘం, బహుజన రైతు కూలి సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూదేశం లో ఉన్న 500 ల రైతు సంఘాలను కలుపుకొని ఆదివారం నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఏ ఐ కె ఎస్ భావించింది అని అన్నారు కేంద్రం ప్రకటించిన ఎం ఎస్ పి ప్రకారం రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు కాక రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉంది ఒక ప్రక్కన కేంద్రం ఎరువుల ధరలను పెంచుతూ సబ్సిడీలు ఎత్తివేయడం వల్ల రైతులకు పెట్టుబడి పెరుగుతుంది పంటకు గిట్టు బాటు ధర లేక రైతులకు దిక్కు తోచని స్థితి ఏర్పడుతుంది రైతు ఆత్మ హత్యల పరంపర కొనసాగే ప్రమాదం ఉంది మరో వైపు ఇతర రాష్ట్రాల్లో రైతులు పండించిన గోధుమ పంట ఇతర పంటలను మొత్తం కొనుగోలు చేస్తుంది తెలంగాణ రాష్ట్రం లో రైతులు ఎక్కువ పండించే ధాన్యం ఒక కోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ను కొనమంటే కేవలం 53 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం మోడీ ప్రభుత్వం కు తెలంగాణ రైతుల పై ఉన్న చిత్త శుద్ధి ని గమనించ వచ్చు 87లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకొమ్మని బహిరంగ గానే చెబుతుంది దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి రైతుల పోరాటం లో కలిసి వస్తారా రారా అనేది వారే తేల్చుకోవాలి అని అన్నారు కేంద్రం మాత్రం వెంటనే ఏం ఎస్ పి ధరను సవరించాలని ఏ ఐ కె ఎఫ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వీరేపల్లి వెంకటేశ్వర్లు, రైతు మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రు, కార్యనిర్వహక అధ్యక్షుడు పందు వెంకటేశ్వర్లు కోశాధికారి దుర్గయ్య రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జక్కల నరసింహ కార్యదర్శి లింగారెడ్డి , ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మట్టయ్య, నాయకులు మోహన్ మారయ్య కనకయ్య నల్పరాజు సైదులు దొంగల వెంకన్న సాగర్ల మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అన్నదానం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టినరోజు సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో




స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.అదేవిధంగా గ్రీన్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో బెల్లంపల్లి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వాగతిస్తు ఆయన మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాన శ్రావణ్,కొట్టె వినయ్,కొట్టె రాకేష్,మద్దెల గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన మార్గంలో యువత నడుచుకోవాలి.




ఆమనగల్లు మే 31, (లోకల్ గైడ్) :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చూపిన సన్మార్గంలో యువత ముందుకేలుతూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిన్న జంగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన చైతన్య సభను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం, యువత బాధ్యతలు, విద్య, సామాజిక చైతన్యంపై విస్తృతంగా చర్చించారు. అదే విధంగా సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువత నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే విద్య, ఐక్యత, సంఘటిత పోరాటం ద్వారా సామాజిక మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, నాగిళ్ల జగన్, సంఘం మాజీ అధ్యక్షులు కామల్ల అంజయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు వంకేశ్వరం భీమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జంతుక సైదులు, ఉపాధ్యక్షులు వస్పుల సురేష్, వస్పుల రంజిత్, గుమ్మకుండ రాజు, చాంద్ పాషా, లండం యాదయ్య, వస్పుల శేఖర్, మీసాల రమేష్, ఎం.డి. అప్సర్, మద్దెల మల్లేష్, జంతుక అనిల్, యడవల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలు లేదు చూలు లేదు...... ఇహెచ్ఎస్ కటింగ్ షురూ.

**ఆర్థిక శాఖ అత్యుత్సాహాన్ని తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ.**

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 31. (లోకల్ గైడ్)ఉద్యోగుల ఆరోగ్య పథకం(జుఎజు) విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు, హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జి.ఓ కూడా ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశం లు తీవ్రంగా ఖండించారు. విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు, నిన్న రాత్రి ఫోటోల అప్లోడ్ కు అవకాశం ఇచ్చారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. జి. ఓ. 174 (పాత నిబంధన) ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఈనెల 31 వ తారీకు రిటైర్ అయ్యే వాళ్ల నుంచి కూడా 1.5 శాతం కట్ చేయడం ఎంతో విడ్డూరంగా ఉంది. ఆధారిత కుటుంబ సభ్యులపై పూర్తి స్పష్టత రానే లేదు. నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో..... అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం లు డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య దూరం పెరుగుతుందని వారు హెచ్చరించారు.

## యాదవులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది.. కేసీఆర్ పాలనలోనే యాదవ సంక్షేమానికి పెద్దపీట: హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 31: కాంగ్రెస్ ప్రభుత్వం యాదవుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సంస్థలను నిర్వీర్యం చేస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్ రావు విమర్శించారు.సిద్దిపేట పట్టణంలోని యాదవ సంఘం భవనంలో నిర్వహించిన యాదవ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో యాదవుల సంక్షేమానికి పెద్దపీట వేశారని, చట్టసభల్లోనూ తగిన ప్రాతినిధ్యం కల్పించారని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ సక్రమంగా పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధిపై చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు.యాదవుల ఆర్థికాభివృద్ధికి దోహదపడిన గొర్రెల పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మాటల్లో సంక్షేమం చెబుతున్న ప్రభుత్వం చేతల్లో మాత్రం కనిపించడం లేదన్నారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువుకు కులం లేదా పేదరికం అడ్డుకాదని, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులకు అందించే ప్రతిభా పురస్కారాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, యాదవ సమాజానికి చెందిన విద్యార్థులు కూడా విద్యా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బండి సదానందం ఆధ్వర్యంలో అన్నదానం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాక వెంకటస్వామి,కళావతి ల స్మారకార్థం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని స్థానిక కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి రోజు పట్టణంలో మంచినీటి పంపిణీ,ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ,ప్రతి ఆదివారం పెరుగు అన్నం పంపిణీ కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తు 2నెలలు పూర్తయిన సందర్భంగా ఆదివారం ప్రత్యేకంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతు స్వర్గీయ కాక వెంకటస్వామి,కళావతి ల సేవా స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించడం ఆనందంగా ఉందన్నారు.ప్రజల మధ్య ఉండి వారి అవసరాలకు తోడ్పడటం కాంగ్రెస్ సిద్ధాంతమని,సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.అంతేకాకుండా జూన్ నెలాఖరు వరకు ఈ సేవా కార్యక్రమాలను ఇదే విధంగా కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.పేద ప్రజలకు సేవ చేయడమే తన ముఖ్య ఉద్దేశ్యమని,ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోసాల పట్ల ప్రజలు
## అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట మే 31ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. అమా యక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బంగారం, స్థలా లు, ఆన్‌లైన్ వ్యాపారాలు, లక్కీ డ్రాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడు తున్నారని తెలిపారు.ముఖ్యంగా తక్కువ పెట్టు బడితో అధిక లాభాలు, సులభంగా లోన్, తక్షణ ఉద్యోగం, లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మబలికి డబ్బు లు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రకట నలు, సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్, మెసే జ్‌లను నమ్మి ఎవరూ మోస పోవద్దని హెచ్చరించారు.ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు, ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నా రని తెలిపారు. ఆస్తుల కొను గోలు సమయంలో సంబం ధిత పత్రాలను పూర్తిగా పరి శీలించి, అధికారిక ధృవీకర ణ తీసుకున్న తర్వాతే లావా దేవీలు చేయాలని సూచించా రు.అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచు కుని డబ్బులు అడగడం, ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయ డం, క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘట నలు పెరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులపై నమ్మకం ఉంచి ఆర్థిక లావా దేవీలు చేయవద్దని సూచిం చారు.విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నిం చే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్రదించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు బంగారం, చిట్ ఫండ్లు, ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహ రించాలని సూచించారు.ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేష న్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. చీటింగ్ కేసులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, మోసగాళ్లను చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయ గలదు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్ర దించాలి అని సూచించారు.

### ములుగు జిల్లా కాంగ్రెస్
## ఎస్ సీ సెల్ చైర్మన్‌గా మట్టేవాడ తిరుపతి నియామకం



ములుగు : లోకల్ గైడ్ :ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ జారీ చేసిన నియామక పత్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా మట్టేవాడ తిరుపతికి అందజేసి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌లు మట్టేవాడ తిరుపతికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన మట్టేవాడ తిరుపతి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన మంత్రి దనసరి అనసూయ సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు, అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ఇంచర్ల సర్పంచ్ మునిసేపల్లి కుమార్ గౌడ్, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి...

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు,నిల్వ,రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.జిల్లాలోని చెన్నూర్ మండలం ఒతుకులపల్లి,ఆస్నాద్,సోమనపల్లి లలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు,చెన్నూర్ మండల కేంద్రంలోని గోదామును మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని,కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా,వేగంగా నిర్వహించాలని తెలిపారు.ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు,టార్పాలిన్ కవర్లు,తూకం యంత్రాలు,ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు.ధాన్యం నిల్వ,తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని,లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజులకు ఇచ్చిన హామీలను
## కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తుంది..బోర జ్ఞానేశ్వర్

-ముదిరాజుల రాజకీయ, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




శేరిలింగంపల్లి, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేసి నిలబెడుతుందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ ఐక్య ముదిరాజ్ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఖానామెట్ శాఖ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్‌లో ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమలు దిశగా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ బీసీ సమాజంలో మొదటి వరుసలో ఉన్న ముదిరాజ్‌లు రాజకీయంగా ఇంకా వెనుకబడిన పరిస్థితి ఉందని, వారికి తగిన అవకాశాలు కల్పించి రాజకీయ, సామాజికంగా మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ముదిరాజ్‌ల అభివృద్ధికి ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుటుంబ సర్వే ద్వారా తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాల స్థితిగతులపై సమగ్ర నివేదిక సిద్ధమైందని, ఆ నివేదిక ఆధారంగా అన్ని వర్గాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. జనాభా లెక్కల ఆధారంగా ముదిరాజ్‌ల సంఖ్యను ప్రభుత్వం అధికారికంగా నమోదు చేయడం సంతోషకర మైన విషయమన్నారు. అదే విధంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక, సామాజిక పురోగతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగదీష్ గౌడ్, ఖానామెట్ శాఖ అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సతీష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు, వివిధ ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అట్టహాసంగా ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్' ఖమ్మంముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ఖమ్మం, తెలంగాణ భవన్బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా మాజీ పార్టీ అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ శ్రేణులు, అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తెలంగాణ భవన్ కిక్కిరిసిపోయింది.ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ విచ్చేసి, భారీ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజ్ మరియు ఇతర సీనియర్ నాయకులు మాట్లాడుతూ, "తాతా మధుసూధన్ గారు కేవలం పదవులకే పరిమితం కాకుండా, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే నిరాడంబర నాయకుడని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో ఆయన చేస్తున్న కృషి అనన్యసామాన్యమైనదని ప్రశంసించారు. కేసీఆర్, కేటీఆర్ గారి ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పార్టీని నడిపిస్తున్నారని తెలిపారు. ఒక సామాన్య నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన క్రమశిక్షణ, నిబద్ధత యువ నాయకులకు ఆదర్శప్రాయం" అని వక్తలు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పుల వెంకటరమణ, సీనియర్ నాయకులు లాకావత్ గిరి బాబు, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి బిచ్చాల తిరుమల రావు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, బాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, వేముల వీరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, మల్లీదు వెంకటేశ్వర్లు, ఆసిఫ్ పాషా, మంచా నాయక్, చుంచు విజయ్ కుమార్, చందు షేక్, మట్టా వెంకటేశ్వర్లు, జార్పుల లక్ష్మణ్, కాసాని సైదులు, పవన్, బిళ్ళగిరి ధనుంజయ్, మహ్మద్ రఫీ (రసూల్), బలుసు మురళీకృష్ణ, బాలు నాయక్, గూడ సంజీవ్ రెడ్డి, తాతా రవీందర్, మద్దెల విజయ్, యలమద్ది రవి, బానోత్ రవి, బంక మల్లయ్య, చావా శ్రీనివాస్, లింగనబోయిన సతీష్, చీకటి రాంబాబు, ఆరెంపుల వీరభద్రం, ఇటికల శ్రీనివాస్, వేముల ప్రసాద్, మంకెన రమేష్, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరం పాపారావు, సద్దాం, కొండల్ రావు, కొరివి ధనలక్ష్మి, ఆసిఫ్, బురాన్, సింగ్, పిడతల రామ్మూర్తి తదితర నాయకులు, మరియు వివిధ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు జగన్ కు ఘన స్వాగతం.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంచిర్యాలకు వచ్చిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు జగన్ కు మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కృష్ణమూర్తి ఆదివారం ఘనంగా స్వాగతం పలికి ఆయనకు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై ఆయనతో చర్చించారు.

## రాష్ట్ర ప్రజలందరికీ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..



వరంగల్ జిల్లా ప్రతినిధి,మే31(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ:తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం భాగస్వాములైన ఉద్యమకారులకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నవతరం ఒ యువతరానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రం, గ్రామాల్లో, పట్టణాల్లో, మున్సిపాలిటీ పరిధిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ఉద్యమ కారులకు పిలుపు నిచ్చారు.పెద్ది సుదర్శన్ రెడ్డినర్సంపేట మాజీ శాసనసభ్యులు ఓరుగల్లు ఉద్యమ నేత

## బీసీ ఐక్యవేదిక బలోపేతానికి కుల సంఘాల నాయకులతో వరుస సమావేశాలు

-నాయి బ్రాహ్మణ నాయకులు శ్రీశైలం, ముత్యాల రవీందర్‌కు కీలక పదవులు



శేరిలింగంపల్లి, మే 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీసీ ఐక్యవేదికను బలోపేతం చేయడం, వివిధ బీసీ కులాలు, సంఘాలను ఒకే వేదికపైకి తీసుకురావడం లక్ష్యంగా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కీలక నాయకులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీశైలం నాయి బ్రాహ్మణ, ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణలను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీసీల ఐక్యత, సామాజిక న్యాయం, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఆర్థిక అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ కులాలలోని వివిధ సంఘాల పెద్దలను కలుస్తూ ఐక్యవేదికను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా శ్రీశైలం నాయి బ్రాహ్మణను బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షుడిగా, ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణను కార్యదర్శిగా నియమించి నియామక పత్రాలను అందజేశారు. భవిష్యత్తులో బీసీల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్, శ్రీశైలం నాయి బ్రాహ్మణ, ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణ, అరుణ్ కుమార్ యాదవ్ గౌరెల్లి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పదవుల్లో పద్మశాలీయులకు అన్యాయం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉమ్మడి ఆదిలాబాద్,మంచిర్యాల జిల్లాలోని మండల అధ్యక్ష పదవులలో,పట్టణ మున్సిపాలిటీ అధ్యక్ష పదవులలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పద్మశాలి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మంచిర్యాల జిల్లాలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో,గ్రామ పంచాయతీ,మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పద్మశాలి సామాజిక వర్గం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు తీవ్ర స్థాయిలో కృషి చేసారని,అయినప్పటికీ ఇటీవల కాంగ్రెస్ ప్రకటించిన జిల్లా కమిటీలలో,మండల అధ్యక్ష పదవుల్లో,పట్టణ కార్పొరేషన్ అధ్యక్ష పదవుల్లో పద్మశాలీయులకు సరైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం శోచనీయం అని అన్నారు.1978నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి,మండల,పట్టణ,జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా,తెలంగాణ ఉద్యమ కారుడిగా తాటిపాముల నాగయ్య,పసుపునూరి రంగయ్య,జంజీరాల రాజం,మీసాల నర్సయ్య లాంటి ఎందరో నాయకులు తమ చివర శ్వాస వరకు కాంగ్రెస్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారనే విషయాన్ని రాష్ట్ర జిల్లాల నాయకత్వం విస్మరించడం బాధాకరమని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పెద్దలు,జిల్లా,మండల,మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పదవులలో పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు,బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య,పద్మశాలి సంఘం నాయకులు వేముల అశోక్,చిప్ప రామస్వామి,జంజీరాల నారాయణ,అడిచర్ల రాజేశం,పరిసె శ్రీనివాస్,డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయం 1996-97 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



( లోకల్ గైడ్ షాద్ నగర్)సుమారు మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత ఆ పాత స్నేహితులు మళ్లీ ఒక్కటయ్యారు. ఒకరినొకరు చూసుకోక ముప్పై ఏళ్లు గడిచినా, నాటి స్నేహం ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు.ప్రగతి విద్యాలయం షాద్నగర్ 1996-97 విద్యా సంవత్సరానికి చెందిన నాటి విద్యార్థులు అందరూ కలిసి షాద్‌నగర్ నియోజకవర్గం ఈదులపల్లి శివారులోని కోకో ప్లమ్స్ రిసార్ట్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా, అపూర్వంగా సాగింది. ప్రగతి విద్యాలయంలో ఆనాడు తక్కువ ఫీజుతో విద్యార్థులు చదివి ఈనాడు అంచలంచలుగా ఎదిగిన విద్యార్థులను చూసిఎంతో గర్వంగా ఉందని అన్నారు.గురుశిష్యుల భావోద్వేగ కలయిక ఈ కార్యక్రమానికి నాటి ఉపాధ్యాయులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు రాధాకృష్ణ, నరేందర్, మధు సుదన్, మహమూద్ , కొండారెడ్డి, శశికాంత్, త్రివేణి తదితరులు మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఒక గురువుకు తన జీవితంలో లభించే అసలైన అవార్డు, గుర్తింపు.. తన చేతుల్లో పెరిగిన విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడటమే. ఈ రోజు 30 ఏళ్ల తర్వాత మా విద్యార్థులను ఇంతటి ఉన్నతమైన స్థానాల్లో చూస్తుంటే గురువులుగా మా జన్మ ధన్యమైందనిపిస్తోందని వారు కొనియాడారు.నెమరువేసుకున్న బాల్య జ్ఞాపకాలు చదువు పూర్తయ్యాక వివిధ రంగాల్లో, వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన నాటి స్నేహితులు.. ఈ వేదిక ద్వారా ఒకే చోట చేరడంతో రిసార్ట్ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. చిన్ననాటి అల్లరి పనులు, తరగతి గది జ్ఞాపకాలు, గురువుల శిక్షణ, ఆటపాటలను గుర్తుచేసుకుంటూ నాటి విద్యార్థులు ఆనంద డోలికల్లో తేలియాడారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ అపూర్వ కలయిక కేవలం ఒక రోజు వేడుకలా కాకుండా, భవిష్యత్తులోనూ ఒకరికొకరు తోడుగా ఉంటూ, సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నాటి మిత్రులు నిర్ణయించుకున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరి హృదయాల్లో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్కాయ్ గారి భార్గవ్ రెడ్డి భార్గవ కుమార్ రెడ్డి, మల్కాయ్ గారి గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, పండరీనాథ్, వీరేందర్ రెడ్డి, సతీష్, జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాటి వారి కష్టాల్లో అండగా నిలుస్తున్న గుంపెళ్ల గూడెం గ్రామ ఉద్యోగ సంఘం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 31: కారేపల్లి మండలం గుంపెళ్ల గూడెం గ్రామంలో సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రశంసలు అందుకుంటున్న గ్రామ ఉద్యోగ సంఘం (ఎంప్లాయిస్ గ్రూప్) మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందిస్తూ, వారికి తమ వంతు సహాయాన్ని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.ఇటీవల గుంపెళ్ల గూడెం గ్రామానికి చెందిన కున్సోత్ సీతారాములు (చినుకు) బైక్ ప్రమాదంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబ పరిస్థితిని గుర్తించిన ఉద్యోగ సంఘం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి ఈ సహాయం కొంతమేరకు ఊరటనిచ్చింది. అదేవిధంగా గ్రామానికి చెందిన ఎర్రబెల్లి ప్రభాకర్ తల్లి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబం కూడా దుఃఖంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఉద్యోగ సంఘం సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, వారికి కూడా 50 కిలోల బియ్యాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.కష్టసమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా గ్రామంలో పరస్పర సహకారం, మానవీయ విలువలను పెంపొందిస్తున్నారు.గ్రామంలో నిరుపేదలు, బాధిత కుటుంబాలు, ఆపదలో ఉన్న వారికి చేతనైన సహాయం అందించడం గుంపెళ్ల గూడెం గ్రామ ఉద్యోగ సంఘం ప్రత్యేకతగా మారింది. ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతోంది. ఉద్యోగాల నిమిత్తం వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నప్పటికీ తమ సొంత గ్రామం పట్ల బాధ్యతతో ముందుకు వస్తూ సామాజిక సేవలో భాగస్వాములు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షులు బానోత్ వీరన్న, ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్, సభ్యులు బానోత్ రాంబాబు, భూక్యా వీరన్న (ఆర్మీ), బానోత్ రాంబాబు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి -- వీరబాబు మరియు గ్రామ పెద్దలు ఉద్యోగ సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన సమయంలో అండగా నిలవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, మానవత్వాన్ని పెంపొందించడమే కాకుండా ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు."సేవే పరమోన్నత ధర్మం'' అనే భావనతో ముందుకు సాగుతున్న గుంపెళ్ల గూడెం గ్రామ ఉద్యోగ సంఘం, గ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ సామాజిక బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా మారింది. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అవసరమైన కుటుంబాలకు అండగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఆపాలి

-పంటలకు స్వామినాథ సిపార్స్ ప్రకారం గిట్టుబాటు ధర ఇవ్వాలి

-డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 31 : సింగరేణి మండలం ఉసిరికాయలు పంచాయతీ పరిధిలో కారేపల్లి ఇల్లందు ప్రధాన రహదారి మార్గంలోనీ హోలియా తండా సరిహద్దుల్లో ఆదివారం నాడు ఎం ఎస్ పి ఆర్డర్ జీవో పత్రాల దగ్ధం చేయుడం జరిగింది . ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపాలి. రైతాంగ పంటలకు స్వామినాథ సిఫార్సుల ప్రకారం గిట్టుబాటు ధర ఇవ్వాలి అని అన్నారు రైతు ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా మద్దతు ధర తో కొనుగోలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా భారత దేశ రైతాంగానికి వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ ఆదివారం నాడు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన పత్రాలు దగ్ధం చేయటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బడ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహారిస్తుందని అన్నారు . రైతులను అన్ని విధాలుగా నష్టపరిచే మూడు చట్టాలను తీసుకొచ్చి భారత రైతాంగాన్ని వ్యవసాయం నుండి వెళ్ళగొట్టి బ్రతుకుతెరువు లేకుండా చేయాలని దుర్మార్గం వైఖరిని అవాలంభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు పుల్లకాని సత్తిరెడ్డి , అఖిలభారత ప్రగతిల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడు రావుల నాగేశ్వరావు , కామేపల్లి కారేపల్లి టియుసి సంయుక్త మండల కార్యదర్శి ధరావత్ సక్రు నాయక్ , అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు భూక్య నాగరాజు , మహిళా సంఘం సభ్యులు రమ , ద్వాలి , అంకి పూజ , రమ్య , లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ డిఎస్పీ కార్యాలయం, టూ టౌన్ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 31 .(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదివారం నల్లగొండ డిఎస్పీ కార్యాలయం , టూ టౌన్ సీఐ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లో నిర్వహిస్తున్న గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఫైల్స్‌ను సవివరంగా తనిఖీ చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. హత్యలు, దోపిడీలు, మహిళలు , చిన్నారులపై నేరాలు సైబర్ నేరాల వంటి గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. ప్రతి కేసులో ఆధారాలను పటిష్టంగా సేకరించి నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా దర్యాప్తు నాణ్యత ఉండాలని స్పష్టం చేశారు. సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు డిస్పోజల్ కేసుల ఫాలోఅప్, వారెంట్ల అమలు తదితర అంశాలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు .శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవ రావు, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

వైద్యుల నిర్లక్ష్యంతో వికలాంగుడిగా మారిన ఏడు నెలల పసికందు



ఖమ్మం: జిల్లా స్టాపర్:లోకల్ గైడ్ : వైరా మండలం పరిధిలోని పుణ్యపురం గ్రామంలో ఏడు నెలల గర్భిణీగా ఉన్నప్పుడే కవల పిల్లలకు జన్మనిచ్చిన సత్యకాంత్ భార్య రేణుక దంపతులకు కవల పిల్లల్లో ఓ బాలుడి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో, చికిత్స నిమిత్తం మార్చి 4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిన కుటుంబ సభ్యులు రక్తం తక్కువగా ఉందని రక్తం ఎక్కించే క్రమంలో, కాన్యులా ఏర్పరచిన స్థలంలో వాపు వచ్చిందని కుటుంబ సభ్యులు చెప్పినా పెద్ద సమస్య కాదని దాటివేసిన డాక్టర్లు ఎన్ని రోజులైన వాపు తగ్గకపోవడం, చేయి నల్లగా మారడంతో మరో సారి నిలదీయగా, వెళ్లి ప్రైవేటులో స్కానింగ్ తీసుకొని రండి అంటూ వైద్యుల నిర్లక్ష్యపు సమాధానం స్కానింగ్ రిపోర్టులో చేతిలో కణజాలు దెబ్బతిని, చేయి పూర్తిగా దెబ్బ తిన్నదని రావడంతో డాక్టర్లను నిలదీసిన బాలుడి తల్లిదండ్రులు హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి వెళితే వెంటనే నయం చేస్తారని చెప్పడంతో, మార్చి 26వ తేదీన నిలోఫర్ ఆసుపత్రికి తరలింపు అక్కడి వైద్యులు బాలుడి చేయి పూర్తిగా దెబ్బ తిన్నదని, చేతిని తొలగించాలని చెప్పడంతో కుప్పకూలిపోయిన బాలుడి తల్లిదండ్రులు చేసేదేమీ లేక బాలుడి చేయి తొలగించేందుకు అంగీకరించిన బాలుడి తల్లిదండ్రులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలుడు వికలాంగుడిగా మారాడని ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు తగిన న్యాయం జరగడానికి కోరుకుంటున్నారు.

## చలో కలెక్టరేట్ పాదయాత్రను విజయవంతం చేయాలి

షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు




( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జూన్ 1వ తేదీన నిర్వహించనున్న "చలో కలెక్టరేట్'' పాదయాత్రను విజయవంతం చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు .ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో పార్టీలకతీతంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సిద్దాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయం వద్ద ఉదయం 7:30 గంటలకు ప్రారంభమయ్యే యాత్ర రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై యాత్రను విజయవంతం చేయాలని అంజయ్య యాదవ్ కోరారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి 31. (లోకల్ గైడ్) జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సంవత్సరపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో గౌరవ మంత్రివర్యులచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని, ఇందుకుగాను పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను సిద్ధం చేయాలని,అలాగే గ్రౌండ్ లో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు . రాష్ట్ర శాసనమండలి చైర్మన్, పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు మేయర్ ప్రజాప్రతినిధులు ముఖ్యులను రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించాలని, అలాగే ప్రతి ఒక్కరికి ఆహ్వాన పత్రికలు వెళ్లేలా చూడాలని ఆర్డిఓను ఆదేశించారు. శానిటేషన్ తోపాటు, క్లాక్ టవర్, కలెక్టరేట్ వద్ద ముందు రోజు నుండే విద్యుత్ దీపాలతో అలంకరించాలని నల్గొండ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అవతరణ వేడుకలకు సిద్ధం చేయాల్సిందిగా పోలీస్ అధికారులతో కోరారు. అలాగే అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథుల సందేశానికి అవసరమైన నోట్స్ అన్ని శాఖలు సమర్పించినందున సందేశాన్ని తయారు చేయాలని సిపిఓ ను ఆదేశించారు. సీటింగ్ ఏర్పాట్లను గృహ నిర్మాణ శాఖ పీడి చూడాలని, యాంకర్, పాఠశాల విద్యార్థులచే 2 సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ అవార్డుల విధులను జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలని, కార్యక్రమానికి వచ్చిన వారందరికీ అవసరమైన టీ, స్నాక్స్ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల అధికారులను, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధి తెలిపే శకటాలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తూ డిఆర్డిఓ వీటికి ఇంచార్జిగా వ్యవహరించాలని చెప్పారు. అలాగే వివిధ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, వీటన్నిటిని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సమన్వయం చేయాలని చెప్పారు.

## ఆకాశంలో అద్భుతం.. దశాబ్దాల తర్వాత 'మైక్రో బ్లూ మూన్'



వాషింగ్టన్ : ఆకాశంలో అరుదైన, అత్యంత ఆకర్షణీయమైన ఖగోళ వింత ఆవిష్కృతం కానుంది. ఒకే రోజున అటు 'బ్లూ మూన్'గా, ఇటు 'మైక్రో మూన్'గా చంద్రుడు కనిపించనున్నాడు. ఈ రెండు విభిన్న ఖగోళ విశేషాలు ఒకేసారి కలిసి రావడం దశాబ్దాలకు ఒకసారి మాత్రమే జరిగే అరుదైన విషయమని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా'-(ఎన్ఏఎస్ఏ) వెల్లడించింది. ఈ అద్భుత దృశ్యం భారతదేశంలోనూ స్పష్టంగా కనిపించనుందని తెలిపింది. సాధారణంగా ఒకే క్యాలెండర్ నెలలో రెండు పౌర్ణమిలు వస్తే, అందులో రెండో పౌర్ణమి నాటి చంద్రుడిని 'బ్లూ మూన్' అని పిలుస్తారు. క్యాలెండర్ ప్రకారం ఇది ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మే 1వ తేదీన మొదటి పౌర్ణమి రాగా, మే 31 రెండో పౌర్ణమి రావడంతో దీనికి బ్లూ మూన్ అని పేరొచ్చింది. అయితే, 'బ్లూమూన్ ' ఉన్నంత మాత్రాన చంద్రుడు నీలం రంగులోకి మారిపోడు. ఎప్పటిలాగే తెల్లగా, ప్రకాశవంతంగానే కనిపించనుంది. ఈ బ్లూ మూన్‌కు 'మైక్రో మూన్' విశేషం కూడా తోడవ్వడమే నేటి ప్రత్యేకత. చంద్రుడు భూమి చుట్టూ తిరిగే క్రమంలో భూమికి అత్యంత దూరంలో ఉండే బిందువు (అపోజీ) వద్దకు వచ్చినప్పుడు పౌర్ణమి సంభవిస్తే దానిని మైక్రోమూన్ అంటారు. దీనివల్ల చంద్రుడు సాధారణ పౌర్ణమి నాటి పరిమాణం కంటే దాదాపు 14 శాతం చిన్నదిగా, 30 శాతం తక్కువ కాంతితో కనిపిస్తాడు. భారతదేశంలో మే 31 సాయంత్రం వేళల్లో ఈ అరుదైన మైక్రో బ్లూ మూన్‌ను ప్రజలు వీక్షించవచ్చు. అయితే, కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాల ప్రభావం వల్ల ఆకాశంలో మేఘాలు కమ్ముకుంటే మాత్రం ఆటంకం కలగవచ్చు. దశాబ్దాల తర్వాత వస్తున్న ఈ ఖగోళ సుందర దృశ్యాన్ని వీక్షించేందుకు శాస్త్రవేత్తలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## ఫస్ట్ టైమ్ ప్రజల్లోకి విజయ్.. తిరుచ్చిలో పర్యటన



చెన్నై: తిరుచ్చి ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపేందుకు సీఎం విజయ్ సోమవారం బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇందు కోసం తిరుచ్చి తూర్పు నియోజకవర్గం పరిధిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివరాలు.. సీఎం విజయ్ చెన్నై పెరంబూరు, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలలో పోటీ చేసిన విషయం తెలిసిందే. తిరుచ్చి తూర్పు నియోజకవర్గానికి ఆయన రాజీనామా చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టడం, మంత్రి వర్గం విస్తరణ, వాగ్దానాల అమలు, ఢిల్లీ పర్యటన అంటూ బిజీగా ఉన్న విజయ్ ఎట్టకేలకు తిరుచ్చి తూర్పు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు నిర్ణయించారు. ఇందుకోసం సోమవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయ్ సీఎంగా బాధ్యలు చేపట్టినానంతరం ప్రజలలోకి ప్రథమంగా వస్తున్నారు. చెన్నై నుంచి తిరుచ్చికి విజయ్ విమానంలో వెళ్లారు. తిరుచ్చి విమానాశ్రయం టెర్మినల్ నుండి తన సొంత, ప్రత్యేక వాహనంలో (ఓపెన్ వ్యాన్)లో బయలుదేరుతారు. తిరుచ్చి--పుదుక్కోట్టై రోడ్డులోని టీవీఎస్ టోల్ గేట్, ఓల్డ్ డెయిరీ ఫామ్ ,మిల్క్ స్టేషన్ మీదుగా ప్రయాణించి సెయింట్ జోసెఫ్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఆయన ఓపెన్ వ్యాన్‌లో నిలబడి ప్రజలకు , కార్యకర్తలకు చేతులెత్తి ధన్యవాదాలు తెలుపుతూ, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రసంగిస్తారు. ఈ పర్యటన ముగిసిన తర్వాత ఆయన తమిళనాడులోని ఇతర జిల్లాలలో కూడా పర్యటించి ప్రజలకు కృతజ్ఞతలు తెలపనున్నారని సమాచారం.

## బెంగాల్‌లో మరో సంచలనం.. మమత వార్నింగ్ ఆడియో లీక్



కోల్‌కత్తా: పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిస్థితులు ఒక్కసారిగా ఆందోళనకరంగా మారాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి నేపథ్యంలో పశ్చిమబెంగాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల అభిషేక్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో కోల్‌కతాలోని ఓ ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రి సీఈవోకు ఆమె వార్నింగ్ ఇస్తున్న ఆడియో బయటకు వచ్చింది. దీంతో, ఇది కాస్త రాజకీయ దుమారం రేపింది. అభిషేక్ బెనర్జీపై సోనార్‌పుర్‌లో దాడి అనంతరం.. ఆయనను చికిత్స కోసం బెల్ వ్యూ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ బెల్ వ్యూ ఆసుపత్రి సీఈవో ప్రదీప్ టాండన్‌ను హెచ్చరిస్తున్న ఆడియో బయటకు వచ్చింది. 'టాండన్ మీరు తప్పుచేశారు. మేము మీకు చేసిన సాయాన్ని గుర్తుచేసుకోండి. దేవుడు మిమ్మల్ని క్షమించడు. మీ అహంకారాన్ని గుర్తుంచుకుంటాం. మీరు తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆస్పత్రిని నడుపుతున్నారు. ఇప్పుడు బీజేపీ అధికారంలో ఉంది. తర్వాత వాళ్లు అధికారం కోల్పోతే.. మేం చేయాల్సింది చేస్తాం' అని ఆడియోలో ఉంది. అయితే, అభిషేక్ పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ.. డిశ్చార్జ్ చేయాలంటూ బీజేపీ నాయకులు, ఓ సీనియర్ పోలీసు అధికారి ఆస్పత్రిపై ఒత్తిడి తెచ్చారని మమత ఆరోపించారు. తన మేనల్లుడికి ఏమైనా జరిగితే ఆసుపత్రిదే బాధ్యత అని మండిపడ్డారు. కాగా, ప్రస్తుతం అభిషేక్ బెనర్జీకి ఇంట్లోనే చికిత్స అందిస్తున్నట్లు మమత తెలిపారు. కాగా.. ఈ దాడికి సంబంధించి పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. సోనార్‌పుర్‌లో అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తర్వాత ఆయన ఛాతీలో రక్తపు గడ్డలు ఏర్పడ్డాయని మమత తెలిపారు. అభిషేక్‌కు హెల్మెట్ పెట్టకపోయి ఉంటే ఆయన చనిపోయి ఉండేవాడని ఆరోపించారు. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల తన మేనల్లుడి ఛాతీ, పక్కటెముకల ప్రాంతంలో గాయాలయ్యాయని పేర్కొన్నారు. అభిషేక్‌కు సరైన చికిత్స అందించకుండా ఉండేందుకు ఆసుపత్రులకు పైనుంచి ఒత్తిడి ఉందని విమర్శించారు. అలాగే, అభిషేక్ సోనార్‌పుర్ పర్యటన గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, వారు ఎందుకు తగిన భద్రత ఏర్పాట్లు కల్పించలేకపోయారని ప్రశ్నించారు. హింసను సృష్టించేందుకే బీజేపీ బయటి వ్యక్తులను రప్పించిందని ఆరోపించారు. బీజేపీ చట్ట ప్రకారం పనిచేయాలని కోరారు. ఆస్పత్రికి వచ్చినవారిలో ఎవరికి చికిత్స చేయాలి? ఎవరికి చేయకూడదు? అనే దానికి బీజేపీ నుంచి అనుమతి కావాలని మండిపడ్డారు. అంత అమానవీయంగా బీజేపీ తయారయ్యిందని ఫైర్ అయ్యారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు కూలీల దుర్మరణం



బెంగళూరు: కర్ణాటక రాష్ట్రంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చిక్కబళ్లాపూర్ జిల్లా బాగేపల్లి టౌన్ సమీపంలోని జాతీయ రహదారి 44పై జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు వలస కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితులు బాగేపల్లి టౌన్ శివారులోని గంగోత్రి పెట్రోల్ బంక్ సమీపంలో తమ విధులు ముగించుకుని ఆటోలో ఇంటికి తిరిగి వస్తుండగా, వేగంగా వచ్చిన ఒక ట్రక్కు వారి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోను ట్రక్కు బలంగా ఢీకొట్టడంతో పెద్ద శబ్దం వచ్చింది. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# వైద్యం హక్కా? వ్యాపారమా?



'ఒక దేశం గొప్పదనాన్ని అంచనా వేయాలంటే అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిని చూడాలి- అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన బ్రాక్ చిషోల్మ్ అంటారు. ఈ వ్యాఖ్య నేటి భారతదేశ పరిస్థితికి అద్దం పడుతుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది పెద్దలు చెప్పిన మాట. నేడు సంపూర్ణ ఆరోగ్యం పేదలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు వుండవు. తగినంత మంది వైద్యులు వుండరు. పరికరాలు, తగిన వసతులూ అందుబాటులో వుండవు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా వసతులు వుండవు. ఫలితంగా ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల వైపు పరుగులు తీయాల్సి వస్తోంది. 'వైద్యో నారాయణ- అంటారు గానీ, ఇక్కడి వైద్యం ఒక సేవగా కాకుండా వ్యాపారంగా మారడంతో... సామాన్యుడి జీవితం దుర్భరమవుతోంది. అనారోగ్యం ఒక మనిషిని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని, కొన్నిసార్లు వారి భవిష్యత్తును కూడా అప్పుల ఊబిలోకి నెట్టేస్తుంది. ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాలు విద్య, వైద్యాన్ని ప్రాథమిక హక్కులుగా గుర్తించి, ఉచితంగా లేదా అత్యల్ప ఖర్చుతో అందిస్తున్నాయి. కానీ మన దేశంలో మాత్రం కార్పొరేట్ ఆసుపత్రుల ఆకాశహర్మ్యాలు పెరుగుతున్న కొద్దీ పేదల గుండెల్లో భయం కూడా పెరుగుతోంది. అనారోగ్యం సంభవిస్తే ప్రాణం పోతుందో, ఆస్తి పోతుందో తెలియని పరిస్థితి. దేశంలో సామాన్యుడికి వైద్యం మరింత భారంగా మారిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'నేషనల్ హెల్త్ అకౌంట్స్ నివేదిక- స్పష్టంగా చెబుతోంది. ప్రజలు తమ ఆరోగ్య అవసరాల కోసం సొంత జేబు నుంచి చేసే ఖర్చు 2021-22 నాటికి 39.4 శాతం వుండగా, 2022-23 నాటికి 43.4 శాతానికి పెరిగింది. ఇది కేవలం నివేదిక చెప్పిన గణాంకాలు కాదు. లక్షలాది కుటుంబాల కన్నీటి కథలు. కుటుంబంలో ఒకరికి అనారోగ్యం వస్తే- చేతిలో డబ్బులేకపోతే... బంగారం అమ్ముకోవడం, భూమి తాకట్టు పెట్టడం, అప్పుల కోసం గడపగడప తిరగడం వంటి దుస్థితులకు ఈ నివేదికే సాక్ష్యం. కోవిడ్ మహమ్మారి మనకు ఒక గొప్ప పాఠం నేర్పింది. బలమైన ప్రభుత్వ వైద్య వ్యవస్థ లేకుండా ఏ దేశమూ సురక్షితంగా ఉండలేదని ప్రపంచం గుర్తించింది. కానీ కరోనా తర్వాత ప్రజారోగ్య రంగానికి నిధులు తగ్గించడం దూరదృష్టి లోపించడమే. రోడ్లు, భవనాలు, ప్రాజెక్టులు, పరిశ్రమలు ఎంత ముఖ్యమైనవో, ప్రజల ఆరోగ్యం అంతకంటే ముఖ్యమైనది. ఆరోగ్యవంతమైన ప్రజలే దేశానికి అసలైన సంపద. అయితే, కేంద్రప్రభుత్వం ప్రజా వైద్యాన్ని క్రమంగా గాలికొదిలేయడంతో ప్రజలపై అదనపు భారం పడింది. దీంతో దేశ మొత్తం ఆరోగ్య వ్యయంలో ప్రజలు తమ సొంత నగదును అప్పు చేసైనా ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది.బిఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నప్పటికీ, ప్రైవేట్ ఆసుపత్రులు వాటిని సరిగ్గా అమలు చేయకపోవడం, లేదా బిల్లుల చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యల వల్ల పేదలకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరడం లేదు. బి వైద్యం ఎవరి దయాదాక్షిణ్యాలపైనో ఆధారపడే సంక్షేమ పథకం కాదు; ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్లకు అప్పగించిన పాలకులు, ఎంత గొప్ప అభివృద్ధి కథలు చెప్పుకున్నా... అది అసంపూర్ణమే. దేశ భవిష్యత్తు కాంక్రీట్ నిర్మాణాల్లో కాదు, ఆరోగ్యవంతమైన పౌరులలో ఉంటుంది. బడ్జెట్‌లో వైద్యానికి ఖర్చు పెట్టడం వ్యయం కాదు; అది భవిష్యత్తుపై పెట్టుబడి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలేని అభివృద్ధి, అభివృద్ధే కాదు. గర్భిణీలను డోలీల్లో మోసుకుంటూ వాగులు దాటి ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సిన దుస్థితి నేటికీ కొనసాగుతుందంటే, అది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు; ప్రజల పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అంతేకాదు, వైద్య విద్య సైతం పేదలకు అందుబాటులోకి రావాలి. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందాలి. ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రత్యామ్నాయంగా నిలబడాలి. నేడు దేశం అడుగుతున్న ప్రశ్న ఒక్కటే --- వైద్యం హక్కా? వ్యాపారమా? అని. ఈ ప్రశ్నకు పాలకులు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రజల జేబులు కాదు, ప్రభుత్వ విధానాలే ఆరోగ్య భారాన్ని మోయాలి. అదే నిజమైన సంక్షేమ రాజ్యం. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనుకునే జనం... 'నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు' అనే పరిస్థితి రావాలి. అదే ప్రజాస్వామ్యానికి ప్రాణం.

# 6-23 నెలల పిల్లల్లో పెరుగుతున్న పోషకాహార లోపం : జాతీయ ఆరోగ్య సర్వే



న్యూఢిల్లీ : భారతదేశంలో పిల్లల పోషణకు సంబంధించి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ హెచ్ ఎఫ్ ఎస్-6) ఇటీవల వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరమైన వివరాలను వెల్లడించాయి. 6 నుండి 23 నెలల వయస్సు గల పిల్లలలో కేవలం 15.3శాతం మంది మంది మాత్రమే తగినంత పోషకాహారం పొందుతున్నారని తెలిపింది. నెలల వయస్సున్న చిన్నారుల్లో పోషకాహార లోపం పెరుగుతున్నట్లు తెలిపింది. గత సంవత్సరాలతో పోలిస్తే దేశంలో పోషకాహార లోపంలో కొంత మెరుగుదల కనిపించినప్పటికీ, 6-23 నెలల వయస్సు గల పిల్లలలో గణనీయమైన సంఖ్యలో ఇప్పటికీ తగినంత ఆహారం లభించడం లేదు. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5లో 11శాతంగా ఉన్న 6-23 నెలల వయస్సు గల పిల్లల నిష్పత్తి, ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6లో 15.3శాతానికి పెరిగాయని గణాంకాలు తెలిపాయి. పిల్లలకు తగినన్ని కేలరీలు అందుతున్నప్పటికీ, వారి పెరుగుదలకి అవసరమైన ప్రోటీన్లు, సూక్ష్మపోషకాలు, పోషకాలు అధికంగా ఉండే ఆహారం తగినంతగా అందడం లేదని నిపుణులు హెచ్చరించారు. కేవలం తల్లి పాలు మాత్రమే తీసుకునే ఆరు నెలల లోపు పిల్లల సంఖ్య కూడా ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6లో 55.8 శాతానికి తగ్గినట్లు గణాంకాలు వెల్లడించాయి. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5లో వారి సంఖ్య 63.7 శాతంగా ఉండేది. తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాలు, యాంటీబాడీలు, మరియు హైడ్రేషన్‌ను సరైన సమతుల్యతతో అందిస్తాయి. అదే సమయంలో, అవి వారి అభివృద్ధి చెందుతున్న జీర్ణ , రోగనిరోధక వ్యవస్థలను ఇన్ఫెక్షన్లు, అలర్జీల నుండి కాపాడతాయి. కేవలం తల్లిపాలు మాత్రమే ఇచ్చే వారి సంఖ్య తగ్గడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, దీనిపై తక్షణమే జాతీయ స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉందని బ్రెస్ట్‌ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (బిపిఎన్ఐ) వ్యవస్థాపకుడు డాక్టర్ అరుణ్ గుప్తా అన్నారు. ఇది ప్రజారోగ్యం, పోషణ, బాలల హక్కులు, జాతీయ అభివృద్ధికి సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. తల్లులు పిల్లలకు పాలిచ్చేలా వ్యవస్థలను పునర్నిర్మించడానికి భారతదేశం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6 ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయని డాక్టర్ గుప్తా అన్నారు. అయితే ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ లో తల్లిపాలతో పాటు ఘనాహారాన్ని పొందుతున్న 6--8 నెలల వయస్సు గల పిల్లల నిష్పత్తి 45.9శాతం నుండి 59.5శాతానికి పెరిగినట్లు గణాంకాలు తెలిపాయి. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5 (2019--21) మరియు ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6 (2023--24) మధ్య చేసిన పోలిక ప్రకారం, పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో భారత్ పురోగతి సాధించినప్పటికీ.. సవాళ్లు ఇంకా గణనీయంగానే ఉన్నాయి. ఐదేళ్లలోపు పిల్లలలో వయస్సుకు తగినంత ఎత్తు లేకపోవడం(స్టంటింగ్) ప్రాబల్యం ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5లోని 35.5 శాతం నుండి ఎన్ ఎఫ్ హెచ్ ఎస్-6లో 32.3 శాతం కి తగ్గింది. తీవ్రమైన పోషకాహార లోపానికి సూచిక అయిన 'వేస్టింగ్' (ఎత్తుకు తగినంత బరువు లేకపోవడం) 19.3 శాతం నుండి 16.3 శాతానికి తగ్గగా, తీవ్రమైన వేస్టింగ్ 7.7శాతం నుండి 5.7శాతానికి తగ్గింది. తక్కువ బరువు ఉన్న పిల్లల (వయస్సుకు తగినంత బరువు లేకపోవడం) నిష్పత్తి కూడా 32.1శాతం నుండి 29.2 శాతానికి తగ్గింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) ప్రకారం, 6--24 నెలల వయస్సు పిల్లల పెరుగుదల, మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైన కాలం. అయితే ఆరు నెలల వయస్సు నుండి, కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలకు రెండేళ్ల వయస్సు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు తల్లిపాలు ఇవ్వడాన్ని కొనసాగిస్తూనే, సురక్షితమైన, పోషకాలతోనిండి, వైవిధ్యభరితమైనఅనుబంధఆహారాలనుఅందించాలని సూచిస్తున్నారు.

# జెన్ - జీ గళం వినిపిస్తోందా?

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన దేశమని పాలకులు గర్వంగా చెబుతుంటారు. ' యువతే దేశానికి వెన్నెముక ', 'యువశక్తి దేశ భవిష్యత్తు', వంటి పదాలను వేదికలపై పదేపదే వినిపిస్తుంటారు. కానీ అదే యువత ఈ రోజు ఉద్యోగాల కోసం వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? విద్య పూర్తిచేసి సంవత్సరాలు గడిచినా ఉద్యోగం దొరకక నిరాశలో మగ్గుతున్న యువకులు ఎందుకు పెరుగుతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ప్రస్తుతం దేశంలో జెన్-జీ (+వఅ ్గ)గా పిలవ బడుతున్న యువతరం రాజకీయంగా, సామాజి కంగా గత తరాల కంటే ఎక్కువ అవగాహన కలిగి ఉంది. సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచ పరిణామాలను గమనిస్తున్న ఈ తరం కేవలం నినాదాలతో సంతృప్తి చెందడం లేదు. వారికి ఉద్యోగాలు కావాలి, నాణ్యమైన విద్య కావాలి, సమాన అవకాశాలు కావాలి, జీవన భద్రత కావాలి. కానీ పాలకుల నుంచి వినిపిస్తున్నది మాత్రం భారీ హామీలు, ప్రచార ఆర్భాటాలు, ఎన్నికల వాగ్దానాలే. గత కొన్నేళ్లుగా నిరుద్యోగం భారత యువతను వేధిస్తున్న ప్రధాన సమస్యగా మారింది. ప్రభుత్వ రంగ ఉద్యోగాల భర్తీలు తగ్గడం, ఖాళీలు ఉన్నా నియామకాలు జరగకపోవడం, పరీక్షల నిర్వహణలో జాప్యం, ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియలలో పారదర్శకత లోపించడం వంటి అంశాలు యువతలో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్నాయి. లక్షల మంది అభ్యర్థులు ఒక ఉద్యోగానికి పోటీ పడుతున్న దృశ్యాలు దేశ అభివృద్ధి కథనానికి విరుద్ధమైన వాస్తవాన్ని చూపుతున్నాయి. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా జరిగిన యువజన నిరసనలు ఈ అసంతృప్తికి ప్రతిబింబం. రైల్వే ఉద్యోగాలు, సైనిక నియామకాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలు వంటి అంశాలపై యువత వీధుల్లోకి రావడం యాదృచ్ఛికం కాదు. ఇది అవకాశాలు కోల్పోతున్న ఒక తరం వ్యక్తం చేస్తున్న ఆవేదన. కానీ ఈ నిరసనలను వినాల్సిన పాలకులు వాటిని రాజకీయ కోణంలో చూడడం, ప్రశ్నించే యువతను విమర్శించడం ఆందోళనకర పరిణామం. యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చూడాల్సిన ప్రభుత్వం, వారిని కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా మాత్రమే చూడడం ప్రమాదకరం. ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తే దేశభక్తి పాఠాలు చెప్పడం, జీవనోపాధి గురించి అడిగితే అభివృద్ధి గణాంకాలు చూపించడం సమస్యలకు పరిష్కారం కాదు. ఆకలి, నిరుద్యోగం, అసమా నతలు గణాంకాలతో తగ్గవు. వాటికి అవసరమైనది సమర్థమైన విధానాలు. ఇటీవలి రాజకీయ పరిణామాలు కూడా యువతలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతు న్నాయి. పాలకుల విధానాలపై అసంతృప్తికి తాజా ప్రతీకగా నిలిచింది 'కాక్రోచ్ జనతా పార్టీ' (సిజెపి). మొదట ఇది ఒక వ్యంగ్య రాజకీయ-




సామాజిక ఉద్యమంగా ప్రారంభ మైంది. నిరుద్యోగ యువతను 'కాక్రోచ్లు', 'పరాన్న జీవులు'గా అభివర్ణించారన్న ఆరోపణల నేపథ్యంలో సోషల్ మీడియాలో యువత ఆగ్రహం వ్యక్తమైంది. ఆ ఆగ్రహం క్రమంగా ఒక డిజిటల్ ఉద్యమంగా మారింది. వ్యంగ్య పోస్టులు, మీమ్స్, వీడియోలతో ప్రారంభమైన ఈ ప్రచారం కొన్ని రోజుల్లోనే కోట్లాది మంది యువతను ఆకర్షించింది. కాక్రోచ్ జనతా పార్టీ అసలు బలం దాని పేరులో కాదు, దాని వెనుక ఉన్న ఆవేదనలో ఉంది. ఉద్యోగాలు లేక, భవిష్యత్తుపై భరోసా లేక, ప్రభుత్వాల హామీలపై నమ్మకం కోల్పోతున్న ఒక తరం తన అసంతృప్తిని కొత్త భాషలో వ్యక్తం చేస్తోంది. ఇది కేవలం సోషల్ మీడియా ట్రెండ్ కాదు. యువత మనస్తత్వంలో జరుగుతున్న మార్పుకు సంకేతం. నేడు అవకాశవాద రాజకీయాలు, ప్రజా సమస్యల కంటే ప్రచార రాజకీయాలకు ప్రాధాన్యత పెరగడం, కార్పొరేట్ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం లభిస్తున్నదన్న విమర్శలు యువతలో విశ్వాస సంక్షోభాన్ని పెంచుతున్నాయి. రాజకీయ పార్టీలు యువతను ఆకర్షించడానికి సోషల్ మీడియా ప్రచారాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఉద్యోగాల కల్పనకు మాత్రం తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. జెన్-జీ తరం కోరుకుంటున్నది చాలా స్పష్టమైనది. వారికి మత విద్వేషాలు అవసరం లేదు. కుల, మత రాజకీయాల కంటే ఉద్యోగ భద్రత ముఖ్యం. ద్వేష ప్రసంగాల కంటే మంచి విద్య ముఖ్యం. భారీ విగ్రహాలు, ఆర్భాట ప్రాజెక్టుల కంటే ఉపాధి అవకాశాలు ముఖ్యం. వారు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు సంపాదించ డానికి సిద్ధంగా ఉన్నారు. కానీ ఆ నైపుణ్యాలకు తగిన అవకాశాలు దేశంలోనే లభించాలనుకుంటున్నారు. నేడు అనేక మంది యువకులు విదేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నించడం కూడా దేశీయ ఉపాధి పరిస్థితులపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇంజినీరింగ్, వైద్య, సాంకేతిక విద్యల్లో ప్రతిభ కనబరిచిన యువత దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి గర్వకారణం కాదు. ఇది దేశ విధానాల వైఫల్యానికి సంకేతం. యువత శక్తిని దేశాభివృద్ధికి వినియోగించలేకపోతే, అది సామాజిక అసంతృప్తికి దారితీస్తుంది. పాలకులు గుర్తుంచు కోవాల్సిన విషయం ఏమిటంటే, జెన్-జీ తరం మౌనంగా ఉండే తరం కాదు. ప్రశ్నించే తరం. సమాచారాన్ని పరిశీలించే తరం. వాస్తవాలను పోల్చిచూసే తరం. అందువల్ల ప్రచారాలతో మాత్రమే వారిని ప్రభావితం చేయడం సాధ్యం కాదు. ఉద్యోగాల కల్పన, ప్రభుత్వ రంగ నియామకాల వేగవంతం, విద్యావ్యవస్థ బలోపేతం, స్టార్టప్లకు మద్దతు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం వంటి చర్యల ద్వారానే యువత విశ్వాసాన్ని గెలుచుకోవచ్చు. భారత యువత ఈ రోజు అడుగుతున్నది - 'మాకు భవిష్యత్తు ఎక్కడ?' ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పడం సరిపోదు. యువత ఆగ్రహం, నిరాశ, అసంతృప్తి మరింత పెరిగితే అది కేవలం ఒక వర్గం సమస్యగా మిగలదు. అది దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం కాక్రోచ్ జనతా పార్టీ వాటిపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా, ముందు జెన్ - జీ ఆవేదనను అర్థం చేసుకోవాలి. లేదంటే పాలకుల మెడలు వంచే శక్తి యువతకే ఉంటుంది.

## మంత్రాలయం, గాజువాక ఘటనలపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి : మంత్రాలయం, గాజువాక ఘటనలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రెండు వేర్వేరు ఘటనలో పలువురు మృత్యువాత పడటంపై వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాలయం తుంగభద్ర నదిలో ఈతకు దిగిన ఘటనలో ఐదుగురు, గాజువాక రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'తుంగభద్ర నదిలో మునిగి ఐదుగురు మృతిచెందడం విషాదకరం. ఈతకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని వైఎస్ జగన్ సంతాంప వ్యక్తం చేశారు. ఇక గాజువాక రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడటంపై వైఎస్ జగన్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు వైఎస్ జగన్. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ జగన్ కోరారు. కాగా, మంత్రాలయం వద్ద తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లి ఐదుగురు గల్లంతైన సంగతి తెలిసింది. మంత్రాలయంలోని బంంధువుల ఇంట్లో జరిగే సత్యనారాయణ స్వామి పూజకు బంధువులు హాజరయ్యారు. పూజ అయిపోయిన తర్వాత సమీపంలో ఉన్న తుంగభద్ర నదికి వెళ్లారు వారు. వారిలో ఆరుగురు ఈత కొట్టడం కోసం దిగగా, వారిలో ఆదోనికి చెందిన అపర్ణ ముందుగానే సురక్షితంగా బయటకొచ్చేసింది. మిగతా ఐదుగురు నదిలో చిక్కుకుపోయి గల్లంతయ్యారు. అక్కడ నీటి లోతు ఎంత ఉందో అంచనా వేయలేక పోవడంతో ప్రమాదం చోటు చేసుకుని ఐదుగురు గల్లంతయ్యారు. వీరి కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. వారంతా విగత జీవులుగా మిగిలిపోయారు. ఈ విషాద ఘటనలో ఇద్దకు హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర, సతీష్‌లుగా గుర్తించగా మరో ఇద్దరిని మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర, ధనులుగా గుర్తించారు, ఉరవకొండకు చెందిన సంధ్య అనే యువతి కూడా ఉంది. మరొకవైపు ఈరోజు(ఆదివారం, మే 31) ఉదయం గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సుఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. పలువురికి గాయాలు కాగా, వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రాజమండ్రి నుంచి పార్వతీపురం వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

## కేసులకు, బెదిరింపులకు భయపడం



తాడేపల్లి: కేసులకు, బెదిరింపులకు తాను బెదిరిపోనని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. ఆదివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 'చంద్రబాబు మోసానికి' రెండేళ్లు పేరిట పార్టీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో మహానాడు సాక్షిగా అబద్ధాలు,మహిళలకు చేసిన మోసంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా విడదల రజిని మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే వేధింపులు.. సూపర్ సిక్స్ హామీని గాలికొదిలేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని ఆటకెక్కించారు. చంద్రబాబు మోసాలు,అన్యాయాల్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం. బాబును భూస్థాపితం చేయడం మహిళలకే సాధ్యం'అని అన్నారు

## 'బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది'



సిద్ధిపేట: ఉచిత విద్యుత్ కరెంట్ విషయంలో బడేభాయ్ చెప్పినట్టు సీఎం రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది. డిస్కంల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నది వేరు.. వాస్తవం వేరని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం (మే29) సిద్ధిపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. 24గంటల విద్యుత్ ఇవ్వడం కోసమే రైతు డిస్కం ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ అంటున్నారు. కానీ వాస్తవం ఏంటంటే? రైతు డిస్కంతో 24 గంటల ఉచిత విద్యుత్ రానే రాదు. రైతు డిస్కం రైతులకు ఉరి తాడుగా మారబోతుంది.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పాలిట రైతు డిస్కం శాపంగా మారుతుంది. మేం పద్ధతిగా ఆధారాలతో మాట్లాడుతాం. రేవంత్ రెడ్డిలా బట్ట కాల్చి మీద వేయం. ఆర్పీడీసీఎల్ ఏర్పాటుతో కనీసం ఏడు గంటల కరెంట్ కూడా రాదు. 13గంటలకు మించి రైతులకు కరెంట్ రావడం లేదు. రైతులకు మూడు గంటలు కరెంట్ చాలు అని కోదండరెడ్డి మాట్లాడుతున్నారు. గుజరాత్‌లో రైతులకు ఏడుగంటలే కరెంట్ ఇస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే ఓట్లు అడుగుతానని రేవంత్ చెప్పాలి. రేవంత్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడింది. టీజీఆర్పీడీసీఎల్ థర్మల్ పవర్ ఇవ్వరట.. సోలార్ పవర్ మాత్రమే ఇస్తారట. బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది. వరద వచ్చినప్పుడే ప్రాజెక్టులు నింపుకోవాలి' అని వ్యాఖ్యానించారు.

## ఆగని యుద్ధం.. ఆర్థిక మాంద్యంలోకి ప్రపంచం?!





వాషింగ్టన్ : పశ్చిమాసియాలో శాంతి ఒప్పందాల ప్రయత్నాలు విఫలమవడంతో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు మరింత కమ్ముకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన కఠిన షరతుల నేపథ్యంలో ఈ సంక్షోభం మరింత సుదీర్ఘంగా సాగేలా కనిపిస్తోంది. కీలకమైన హార్మూజ్ జలసంధి మూసివేత భయాలు, ఇంధన ధరల పెరుగుదల వల్ల ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక మాంద్యం దిశగా అడుగులు వేస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియాలో శాంతి ఒప్పందం దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాము ఎలాంటి అణు ఆయుధాలను తయారు చేయబోమని ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి తన కోడలు లారా ట్రంప్ నిర్వహించిన 'ఫాక్స్ న్యూస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'నాకు కావలసిన ఒకే ఒక్క గ్యారెంటీ, ఇరాన్ అణు ఆయుధాలను తయారు చేయకూడదు. అందుకు వారు అంగీకరించారు, ఇది చాలా ఆసక్తికరమైన విషయం' అని పేర్కొన్నారు. మరోవైపు, న్యూయార్క్ టైమ్స్, యాక్సియోస్ మీడియా సంస్థల కథనాల ప్రకారం.. శాంతి ఒప్పందం పేరిట ట్రంప్ ఇరాన్‌కు అత్యంత కఠినమైన నిబంధనలతో కూడిన కొత్త ప్రతిపాదనలను పంపారు. అయితే ఈ కొత్త షరతుల కారణంగా పశ్చిమాసియాలో అధికారికంగా యుద్ధం ముగింపు, హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి పట్టే మరింత సమయం పట్టే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధ ముగింపు ఒప్పందంలో భాగంగా 'లేబనాన్'ను కూడా చేర్చాలని ఇరాన్ పట్టుబడుతోంది. ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లేబనాన్‌లోకి 30 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లి దాడులను తీవ్రం చేసిన నేపథ్యంలో ఇరాన్ ఈ డిమాండ్ తెరపైకి తెచ్చింది. దీంతో పాటు వ్యాపార పరంగా అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధి గుండా వెళ్లే ఓడలపై ఇరాన్ ఎలాంటి పన్నులు వసూలు చేయకూడదని ట్రంప్ ప్రతిపాదించగా, అలాంటి నిబంధన ఏదీ ఒప్పందంలో లేదని ఇరాన్ మీడియా సంస్థ 'ఫార్స్' కొట్టిపారేసింది. అంతేకాకుండా, సదరు జలసంధిపై తమ పూర్తి సార్వభౌమాధికారాన్ని చాటే బిల్లును ఇరాన్ పార్లమెంట్ త్వరలోనే ఆమోదించబోతోందని స్పష్టం చేసింది. తమ అణు కార్యక్రమంపై అమెరికాతో కీలక చర్చలు ప్రారంభించడానికి ముందే, గతంలో అమెరికా స్తంభింపజేసిన తమ 12 బిలియన్ డాలర్ల ఆస్తులను తక్షణమే విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. అదే సమయంలో, ఇరాన్ దగ్గర ఉన్న శుద్ధి చేసిన యురేనియంను నాశనం చేస్తామంటూ ట్రంప్ మునుపు చేసిన వ్యాఖ్యలను ఇరాన్ అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. ట్రంప్ వాదనలపై టెహ్రాన్ (ఇరాన్) మొదటి నుంచి సందేహాలు వ్యక్తంచేస్తుండటంతో, కీలక ప్రాధాన్యతల విషయంలో ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా వ్యత్యాసాలు కొనసాగుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

# ఈడి-మోడీ మిలాఖత్!



'రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా' అన్నట్లు, బీజేపీ అనుకోవాలేగానీ ఏదైనా చేస్తుందన్నది పాతపడిన విద్యే. ఎన్ఐఏ, ఈడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలను ఎగదోసి వ్యతిరేకించే ప్రతిపక్ష నేతల నివాసాలపై దాడులు చేయిస్తుంది. అరెస్టులు చేసి జైల్లో పెడుతుంది. మీడియా, సంస్థల్ని కూడా ఇదే తీరుగా బెదిరింపులకు గురిచేస్తుంది. కేరళం తాజా మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) అగ్రనేత పినరయి విజయన్ ఇంటితోపాటు కుటుంబ సభ్యుల నివాసాలపై బుధ వారం నాడు పన్నెండు చోట్ల ఈడి సోదాలు చేసింది. అదేమి పట్టుకుందో, ఏం వెలికితీసిందో తెలియదు. కానీ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ కూటమి విజయన్ ప్రభుత్వంపై చేయని ఆరోపణ లేదు. ఎంతగా దిగజారిందంటే 'ఆయన్ను ఎందుకు అరెస్టు చేయటం లేదు?' స్వయంగా రాహుల్గాంధీ ప్రశ్నించటాన్ని కేరళం పౌరులు చూశారు. బీజేపీతో సీపీఐ(ఎం) కుమ్మక్కు అయినందునే ఆ పని చేయలేదని దుష్ప్రచారం చేశారు. ఒక కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన విజయన్ పోరాట వీరుడు, మచ్చలేని నేత. కన్నూరు జిల్లాలో శ్రామికుల తరఫున కమ్యూనిస్టులు నిర్వహించిన మహత్తర పాత్ర యావత్ ప్రపంచానికి తెలుసు. యువకుడిగా కష్టజీవుల కోసం నిలిచిన నాటి నుంచి విజయన్పై జరగని దాడి లేదు.అనేక సార్లు ప్రాణాలు తీసేం దుకు చూసిన శక్తులు ఇప్పుడు పరువు తీసేందుకు ఈ దాడి చేయించాయని వేరే చెప్పనవసరం లేదు. కన్నూరు ప్రాంతంలో ఒక వైపు కాంగ్రెస్, మరోవైపు ఆరెస్సెస్ మూకలు నిత్యం కమ్యూనిస్టులను అణచివేసేందుకు చేసిన యత్నాలను స్వయంగా ఎదుర్కొన్ననేత విజయన్, బీజేపీతో చేతులు కలుపుతారా? సూర్యుడి మీద ఉమ్మివేస్తే వేసినవారి మీదే పడుతుంది. గతంలో మంత్రిగా చేసినపుడు విజయన్ మీద కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు ఒక్కటీ రుజువు కాలేదు. పోరుబాటలో మడమ తిప్పకుండా ముందుకు పోతున్న విజయన్కు కేసులు కొత్తకాదు, ఈ దాడులతో ఆయన ప్రతిష్ట మసకబారేదీ లేదు. జర్మన్ గోబెల్స్ మాదిరి కాంగ్రెస్ నేతల దిగజారుడు ప్రచారం, బీజేపీ ఆచరణ వెనుక పెద్ద కుట్రేదాగి ఉందని ఇప్పుడు ఈ సోదాలు తేటతెల్లం చేశాయి. నిజంగా బీజేపీతో చేతులు కలిపి ఉంటే ఈడి దాడులు జరిగేవా? బుర్రలో గుజ్జున్న ప్రతి ఒక్కరూ నేడు ఆలోచిస్తున్నారు. దేశంలో, వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అవకాశవాద, దిగజారుడు రాజకీయాల గురించి చెప్పనవసరం లేద. మద్యం కుంభకోణం పేరుతో తప్పుడు కేసు పెట్టి ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్, మంత్రులను నెలల తరబడి జైల్లో పెట్టినపుడు బీజేపీ ఆరోపణలకు కాంగ్రెస్ వంతపాడింది. అలాంటి పార్టీ కేరళంలో తమకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న సీపీఐ(ఎం) నేతలపై తప్పుడు ఆరోపణలు చేయటంలో ఆశ్చర్యం లేదు. ఇలాంటి పార్టీ ఇండియా కూటమిలో పెద్ద పక్షంగా ఉండి బీజేపీకి పరోక్షంగా సాయం చేయటం తప్ప ఆ కూటమిని ముందుకు తీసుకుపోతుందా! విజయన్పై దాడిని ఎంకె స్టాలిన్, కేజ్రివాల్, తేజస్వీ యాదవ్, డి.రాజా వంటి ఎందరో ఖండించారు. ఈడి మీద దాడికి పాల్పడ్డారనే పేరుతో మూడు వందల మంది సీపీఐ(ఎం) కార్యకర్తలు, అభిమానుల మీద కేరళం కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టి అనేక మందిని అరెస్టులు చేసింది. అయినప్పటికీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలిపారు. ఈడి దాడులతో కేరళం నివ్వెరపోయింది. అసలు ఆ సంస్థ ముందుగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని రాష్ట్ర డిజిపి చెప్పటం రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడే నాటకం తప్ప మరొకటి కాదు. అదే గనుక నిజమైతే కాంగ్రెస్ నేతలు కేంద్ర సంస్థ చర్యను ఎందుకు తప్పుపట్టలేదు. ఇంతకూ విజయన్పై దాడి ఎందుకు చేసినట్లో తెలుసా! కేవలం కోటీ 72లక్షల రూపాయల మేరకు అవినీతి జరిగిందనే పేరుతో చేసిన దాడులు. విజయన్ కుమార్తె వీణ అనేకమంది మాదిరే బెంగళూరులో ఎక్సా లాజిక్ కన్సల్టెన్సీ అనే ఒక చిన్న కంపెనీ పెట్టుకున్నారు. 2017 నుంచి 2020 వరకు ఆ కంపెనీ ఒక ప్రభుత్వ సంస్థకు సాఫ్ట్వేర్ సేవలను అందించి నందుకు ఈ నగదు పొందిందన్నది ఆరోపణ. ఇప్పుడా కంపెనీ అసలు ఎలాంటి కార్య కలాపాలు నిర్వహించటం లేదు. అవినీతి డబ్బు చేతులు మారిందని గతంలో కాంగ్రెస్ ఆరోపించింది, ఇప్పుడు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒకరు ఈడికి ఫిర్యాదు చేశారు. కంపెనీని మూసివేసిన ఆరేండ్ల తరువాత ఈడి దాడులు చేసింది. దీనర్థం ఇప్పుడు చేయవద్దని కాదు, జనం సొమ్ము ఎంతైనా సరే విచారణ జరపాల్సిందే. లావాదేవీలన్ని చట్టబద్ధంగానే జరిగాయి గనుక వాటిని దాచేందుకేమీ ఉండదు. ఎందరో ఘరానా పెద్దలు, కార్పొరేట్ల అధిపతులు, వందలు, వేల కోట్ల రూపాయల కుంభ కోణాలకు పాల్పడి ఎలా తప్పించుకుంటున్నారో తెలిసిందే. అలాంటి వారు బీజేపీలో చేరినా, ఆ పార్టీకి ఎన్నికల బాండ్లో, మరోపేరుతోనో వందల కోట్లు నిధులు ఇచ్చినా 'వాషింగ్ పౌడర్ నిర్మా' తంతు తెలిసిందే. రెండోసారి అసోం సీఎం హిమంత బిశ్వశర్మ కాంగ్రెస్నేతగా ఉండగా బీజేపీ పెట్టిన చార్జిషీటు గురించి, ఇప్పుడు బెంగాల్ బీజేపీ సీఎంగా పీఠమెక్కిన సువేందు అధికారి గురించి స్వయంగా మోడీ చేసిన అవినీతి ఆరోపణల గురించి ఏ కేంద్ర దర్యాప్తు సంస్థా ఎలాంటి దాడులు చేయలేదు.అందుకే ఏనుగులు దూరే కంతలను వదలి దోమలు దూరేవాటి దగ్గర కూర్చున్నట్లుగా ఈడి తీరు ఉంది!

# ఎండ ప్రచండం



తెలంగాణ రాష్ట్రంలో ఈసారి మండుటెండలు మరణ మృదంగాన్నీ సృష్టిస్తు న్నాయి. అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 'సీవియర్ హీట్వేవ్' నమోదు చేస్తున్నాయి. చాలాచోట్ల ఎండ వేడి తట్టుకోలేక జనాలు పిట్టల్లా రాలుతున్నారు. ఒకరోజు యాభై ఒక మంది, మరుసటి రోజు ఇరవై రెండు మంది, ఇంకోరోజు ముప్పయి మంది, ఇలా ఈ మూడు రోజుల లెక్కల్ని వింటేనే గుండె తరుక్కుపోతోంది. మృతులు వందకు పైగా దాటడం తీవ్ర విషాదకరం. ఉదయం పనికెళ్లిన మనిషి సాయంత్రానికి శవంగా ఇంటికి రావడం, 'కొద్దిసేపట్లో వస్తా'నని బయలుదేరిన తండ్రి దారిలోనే కుప్పకూలడం విచారకరం. ఇలాంటి దారుణమైన పరిస్థితుల్లో పొద్దంతా చెమటోడిస్తేగానీ ముద్ద నోట్లోకి వెళ్లని శ్రమజీవుల సంగతేమిటి? ఈ వేసవిలో వారి బతుకు చిత్రం ఒక్కసారిగా ఆందోళనకరంగా మారింది. ఇంట్లో ఉంటే పూట గడవదు, బయటకు వెళ్తే మరణం తప్పదన్న దుస్థితి ఎదురైతే వారు ఎవరికి చెప్పుకోవాలి? వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో నలభై ఆరు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెద్దపల్లి జిల్లాలో నలభై ఏడు డిగ్రీలు అత్యధికం. భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఉదయం తొమ్మిది గంటలకే జనం బయట అడుగుపెట్టడం లేదు. మధ్యాహ్నం అయితే గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. పట్టణాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కానీ పొలాల్లో పనిచేస్తున్న రైతులు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి కూలీలు ఈ ఎండల్లో కుప్పకూలుతున్న దయనీయ స్థితి నెలకొంది. ఎందుకంటే, పేదరికం వారిని ఇంట్లో ఉండనివ్వదు. ఆకలి వాళ్లను ఎండలోకి నెట్టేస్తోంది. చివరకు అదే ఎండ వారి ప్రాణాలను కూడా మింగేస్తోంది. ఈ విపత్కర పరిస్థితులకు కారణాలను విశ్లేషిస్తే ఒకటి ఎల్నినో ప్రభావం, రెండోది కార్పొరేట్ల ధనదాహం. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాల్లో తీవ్రమైన వేడి తరంగాలు నమోదవు తున్నాయి. కానీ, ప్రకృతి ఒక్కటే కాదు. చెట్ల నరికివేత, చెరువుల మాయం, కాంక్రీట్ నగరాల పెరుగుదల, పచ్చదనం తగ్గిపోవడం కూడా ఈ వేడిని మరింత భయంకరంగా మార్చేస్తున్నాయి. అయితే, ఈ వినాశనంలో పాలకవర్గాల పాత్ర ప్రధానం. లాభాల కోసం ప్రకృతిని విచక్షణా రహితంగా దోచుకుంటున్న కార్పొరేట్ విధానా లు, వాటికి అనుగుణంగా రూపొందుతున్న ప్రభుత్వ నిర్ణయాలే పర్యావరణ సంక్షోభాన్ని అసలు కారణాలు. వేలాది ఎకరాల అడవిని ఆదానీ, అంబానీ లాంటి ప్రయివేటు కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారు. వారేమో ఖనిజ సంపదకోసం లక్ష?లాది చెట్లను నరికేస్తున్నారు. దీంతో అడవులు కనుమరుగవుతున్నాయి. ఇంకా, గనుల తవ్వకాలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక ఆర్థిక మండలాల కోసం లక్షల ఎకరాల భూమి వినియోగిస్తున్నారు. ఇదే వాతావరణ సమతుల్యతను దెబ్బతీసి భూమి ఉష్ణోగ్రతలను పెంచుతోంది. ఏడాదికేడాది ఎండలు పెరుగుతున్నా, ప్రభుత్వాల సిద్ధత మాత్రం పాత స్థాయిలోనే ఉంది. అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే? వడదెబ్బతో చనిపోతున్న వాళ్లలో ఎక్కువ మంది పేదలే. ఏసీ గదుల్లో ఉండేవాళ్లు కాదు. రోజు పనిచేసి కుటుంబాన్ని పోషించుకునే రైతులు, కూలీలు, ఆటోడ్రైవర్లు. ఇప్పుడు చనిపోయిన వారిలో కూడా వారే ఎక్కువ. అంటే ఈ మరణాలకు కారణం కేవలం సూర్యుడి వేడి కాదు, సామాజిక అసమానత కూడా అందులో దాగుంది. అయినా, పర్యావరణం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో పెద్దపెద్ద చెట్లు ఉండేవి. ఇపుడు వాటి స్థానంలో సిమెంట్ గోడలు వచ్చాయి. పట్టణాల్లో బస్టాపులకు సరైన షెడ్లు కూడా లేవు. చలివేంద్రాలు కనిపించడం కూడా అరుదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కోవాలి. పట్టణాభివృద్ధి పేరుతో చెట్లను నరికి వేసి, తర్వాత 'హరితహారం' పేరుతో మొక్కలు నాటితే సరిపోదు. పర్యావరణాన్ని కాపాడకుండా ఈ వేడి సంక్షోభం తగ్గదు. చెరువులు,పార్కులు, పచ్చదనం పెరగాలి. అందుకు బృహత్తర కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి. ఎందుకంటే, దేశమే కాదు, మన రాష్ట్రమూ ప్రమాదకర అంచున నిలబడి ఉంది. ఎండలు ప్రతిసంవత్సరం వచ్చేవే. కానీ,గతేడాదితో పోలిస్తే ఈ సారి మరణాలు రెట్టింపు పెరిగాయి. ఈ ఒక్కో మరణం వెనుక కుటుంబ శోకం, దాని వెనుక పిల్లల ఆర్తనాదాలు ఉన్నాయి. ఇప్పటివరకు చనిపోయిన వారి కుటుంబాలను ప్రకృతి విపత్తుల కింద ప్రభుత్వాలు ఆదుకోవాలి. ఇది ప్రకృతి, పాలన కలిపి సృష్టించిన సంక్ష?భం. దీనికి అడ్డుకట్ట వేయకుంటే, రోజురోజుకూ వార్తల్లో మరణాల సంఖ్య మారుతుంది. కానీ, పేదల ఇళ్లలో వినిపించే ఏడుపు మాత్రం అలాగే ఉంటుంది. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు తరాలు ప్రభుత్వాలను క్ష?మించవు.

# నీచత్వానికి నీరాజనమా!




ధర్మం, సనాతనం, హిందూ, సంస్కృతి అని నిత్యం గొంతు చించుకుని, కాషాయ జెండాలతో, కండువాలతో చెలరేగుతూ తిరుగుతున్న వాళ్ల గుంపు మనిషే కదా ఇతనూ! ఎందుకింత అరాచకం! హిందూరాష్ట్రం ఏర్పడాలని కోరుకుంటున్నది ఇందుకోసమేనా? ఎవరూ మాట్లాడరేమి? సంఘీయులుగానీ, బీజేపీ నాయకులుగానీ, ప్రభుత్వ పెద్దలు, యోగులు, పీఠాధిపతులు ఏమీ మాట్లాడరు. కనీసంగానైనా ఖండించరు. అదే ఇంకొక మతవ్యక్తి చేస్తే మాత్రం వీరంగం వేస్తారు. సిగ్గుండాలి. ఇలాంటి ఊరేగింపులు చేయటానికి, వాటిని చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడానికి! వాళ్లేమి చేస్తున్నారో అర్థమవుతోందా! దేశంలోని కోట్లాది మంది హిందువుల పేరు చెప్పుకుని, ఆ పేరు పెట్టుకుని మానవత్వానికే మచ్చ తెస్తున్న వీరి ఆగడాలను చూస్తూ ఊరుకుంటే, అవి కొనసాగుతూనే ఉంటాయి. అది ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్. అక్కడి జైలు వెలుపల పెద్దఎత్తున హిందూవాహిని సమూహం గుమిగూడి పెద్ద పెద్దగా అరుస్తూ నినాదాలిస్తున్నది. అందరూ కాషాయ కండువాలతో, జెండాలతో ఉన్నారు. జై కొడుతున్నారు. జైలు నుండి బయటకు వచ్చిన ఒక వ్యక్తిని వాళ్లు భుజాల మీదకు ఎత్తుకుని ఊరేగింపు తీస్తున్నారు. సంబరాలు చేసుకుంటున్నారు. అతను ఆనందోత్సాహాలలో ఊరేగుతున్నాడు. అతని పేరు సుశీల్ ప్రజాపతి. హిందూ యువ వాహిని మాజీ నేత. ఇతడేం స్వాతంత్ర్య సమరయోధుడు కాదు. లేదా ప్రజల సమస్యలపై పోరాడి జైలుకు వెళ్లలేదు. లేదా గొప్ప క్రికెట్లో వరల్డ్ కప్ మోసుకొచ్చినోడు కాదు. ఒక లైంగికదాడి నిందితుడు. బెయిల్పై విడుదలయిన సందర్భం అది. జైలు తలుపుల నుంచి బయటికి అడుగుపెట్టగానే పూలమాలలతో స్వాగతం పలికారు సహచరులు. హిందూవాహిని నేతలు. ఈ దృశ్యాలను వీడియో తీసి మరీ సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ గా మారింది. ఒక హేయమైన నేరానికి పాల్పడిన వ్యక్తికి ఈ విధంగా హీరోలా స్వాగతం పలకడంపై అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ కాషాయాన్ని ధరించి అధికారం చేస్తున్న అక్కడి ముఖ్యమంత్రి యోగీ కానీ, మంత్రులు కానీ ఏమీ మాట్లాడటం లేదు. ఇంతకీ ఈ సుశీల్ ప్రజాపతి చేసిన ఘనకార్యమేమంటే, ఘజియాబాద్ కే చెందిన 'లా' చదువుతున్న విద్యార్థినికి, మాయమాటలు చెప్పి ఓ ఫ్లాటుకు తీసుకువెళ్లి, మత్తుమందు ఇచ్చి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు, చంపుతానని బెదిరించినట్లు 2025 ఆగస్టులో కేసు నమోదయింది. ఆరోపణలు రుజువు కావడంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి జైలుకు పంపారు. తొమ్మిది నెలల తర్వాత మే నెల 17న ఆయనకు బెయిల్ మంజూరయింది. ఇలాంటి ఘటనలు హిందూవాహినికి కొత్తేమీ కాదు. 2017లో బరేలీలో కూడా లైంగికదాడి నేరంపై జైళ్లకు వెళ్లారు. జై హిందూ నినాదాలు చేసిన మన రాష్ట్రంలో బండి భగీరథ్ కూడా ఇదే ఆరోపణలతో జైల్లో ఉన్న విషయం మనకు తెలుసు. ఇలాంటి ఉత్సవ సన్నివేశాలు ఇంతకు ముందు కూడా జరిగాయి. బిల్కిస్ బానోపై లైంగికదాడి, కుటుంబ సభ్యుల హత్యకేసులో శిక్షపడిన నేరస్తులను విడుదల చేసినప్పుడు కూడా ఇదే హిందూ పేరు పెట్టుకున్న సంస్థలు వారిని పూలదండలతో సత్కరించిన దౌర్భాగ్య సంఘటనను చూశాం. అంతేకాదు మహిళలపై, మైనరు బాలికలపై లైంగికదాడి, జర్నలిస్టు హత్య కేసులో జైల్లో ఉన్న డేరా బాబాకు పెరోల్ ఇవ్వడం, బయట అతనికి నీరాజనాలు పలకడం చూస్తూనే ఉన్నాం కదా! అలాగే ఆశారాం బాబా జైల్లోనే ఉన్నాడు. వీళ్లంతా నీతి, ధర్మం అంటూ ప్రవచనాలు పలికేవాళ్లే. వీళ్లలాంటి వాళ్లు ఇంకో మతంలో ఉంటే 'లవ్ జిహాద్' అని మొత్తం మతాన్ని ద్వేషించే ప్రచారం చేస్తారు. కానీ హిందూవాహిని పేరుతో చలామణి అవుతున్న వీళ్లు చేస్తున్న ఈ నీచ పనులకు సంబంధించి విషయాలపై ఒక్క ఖండన కూడా చేయరు. అంటే సమర్థిస్తున్నట్లే కదా! అన్యాయం అని తెలిసినా ఎవరూ ఎందుకు మాట్లాడటం లేదు. మహిళలకు, అమ్మాయిలకు ఇవ్వాల్సిన గౌరవం, వ్యక్తుల ఆరాధనలో కొట్టుకుపోతోందా! ఆడవాళ్లు ఆదిపరాశక్తులని, దేవతలని, మా సంస్కృతిలో వారిని పూజిస్తామని చెప్పే మాటలన్నీ అబద్ధాలుగా నిలుస్తున్నాయి. వేల ఏండ్ల సంస్కృతి, నాగరి కతలుగా చెప్పే వీరి విలువల ప్రయాణం చాలా దారుణంగా కనపడుతోంది. గతంలో కంటే ఇదంతా ఈ పదేండ్లలో మహిళలపై దాడులు, లైంగికదాడులు, హత్యలు విపరీతంగా పెరిగాయని నేర గణాంకాలు వివరిస్తున్నాయి. దేశ పాలకులు ఒట్టి నినాదాలివ్వడం కాదు, మహిళల భద్రతకు కావలసిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం.

## మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సేవా మార్గంగా నవ శకం

## నవ శకం వ్యవస్థాపకులు మేకల రమేష్..........

నవ శకం మధిర నియోజకవర్గ కార్యాలయం నూతనంగా ప్రారంభం




మధిర :లోకల్ గైడ్ : నవ శకం మధిర నియోజకవర్గ, కార్యాలయాన్ని మధిర పట్టణంలో ఆదివారం నాడు ప్రారంభించారు, ఈ సందర్భంగా నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ



నవ శకం కార్యాచరణ ప్రకటించారు.మధిర నియోజకవర్గం లో ఉన్న అన్ని మండల కేంద్రాలలో నవ శకం కార్యాలయాలు ప్రారంభిస్తాం నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో నవ శకం కమిటీలను, ఏర్పాటు చేస్తాం నియోజకవర్గంలో ఉన్న, గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తాం నియోజకవర్గంలో అవకాశాలు ఉన్న అన్ని మండల కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాంపేదరికంలో ఉన్న విద్యార్థులకు మా వంతు ఎంతో కొంత సహాయం చేస్తాం వైద్య పరంగా పేదరికంలో ఉన్న వారికి ఎంతో కొంత ఆర్థికంగా సహకరిస్తాం ప్రతి మండల కేంద్రంలో ఉన్న నవ శకం కార్యాలయంలో, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తాం ప్రతి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచులకు, సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం,ప్రతి మండలంలో గెట్ టుగెదర్లు ఏర్పాటు చేస్తా ముఖ్యంగా విద్యా వైద్య పరంగా ప్రజలకు సహాయకంగా ఉంటాం మరింత నియోజవర్గం గ్రామ గ్రామాన సేవా కార్యక్రమాలతో ముందడుగులోనికి నవ శకం సిద్ధంగా ఉందంటూ తెలియజేశారు.ఈ,కార్యక్రమంలో నవ శకం ఎరుపాలెం మండల అధ్యక్షులు, మారబత్తుల మోహన్ రావు, సంకుర్తి శ్యామ్,పవన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం

## వెంకటేశ్వర్లు చొరవతో నూతన బోరు ఏర్పాటు



కరకగూడెం : లోకల్ గైడ్ : కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కీలక అడుగు పడింది. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ శ్రీ పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో మంజూరైన నూతన బోరు పనులను ఆదివారం సర్పంచ్ పోలేబోయిన రాణి పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. నూతన బోరు ఏర్పాటుతో కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొప్పు కాంతారావు, తాటిగూడెం ఉపసర్పంచ్ గాంధర్ల రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలం రామకృష్ణ, జాడి శ్రీను, దుర్గం కన్నయ్య, త్రిగుళ్ల సంజీవ, పోలేబోయిన బాబు, పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పోందిన

## పోలీసులను సత్కరించిన అధికారులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే31(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి ఆదివారం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పరిపాలన విభాగానికి చెందిన ఆదనపు డిసిపి తో పాటు ఇతర పోలీస్ అధికారులు పదవీ విరమణ చేసిన ఎస్.ఐ యం. డి నజీర్, ఆర్. ఎస్. ఐ రవికుమార్, ఏ. ఆర్.ఎస్. ఐ లు రమేష్ , మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ, అశోక్ లను,ఆధికారులు పూలమాల వేసి శాలువ కప్పి ఘనం సత్కరించి జ్ఞాపిలను అందజేశారు. ఈ సందర్బంగా ఆదనపు డిసిపి మాట్లాడుతూ పదవీ విరమణ పోలీస్ ఆధికారులు అనంతరం కుటుంబ సభ్యులతో గడపాలని, ఏదైన సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని, ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ ప్రయేజనాల ద్వారా వచ్చే డబ్బు ఏవరికి అప్పుగా ఇవ్వకుండా జాగ్రత్తగా తమ కుటుంబాల అవసరాల కోసం వినియోగించుకోవాలని ఆదనపు డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ. ఆర్ ఆదనపు డిసిపి సురేష్ కుమార్ , శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, ఆంతయ్యా, ఆర్. ఐ లు సతీష్, శ్రీధర్ , ఆర్. ఎస్. ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో బంగారు గొలుసు అపహరణ...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చులాపూర్ గ్రామంలో మహిళల నుండి గుర్తు తెలియని దొంగ బంగారు గొలుసు అపహరించినట్లు తాండూర్ ఎస్సై ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాధితురాలు అయిల్ల లక్మి గత నెల 30న రాత్రి 9గంటలకు రోజువారీల భోజనం చేసి ఇంటి బయట మంచం మీద పడుకుంది.అర్ధరాత్రి12:30గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంటిలోకి వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తేల తాడును తెంపి తీసుకొని పారిపోయాడని ఎస్ఐ తెలిపారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపీ నిధులతో కంచన్‌పల్లిలో ఐమ్యాక్స్ లైట్స్ ప్రారంభం



మిడ్జిల్ మే 31( లోకల్ గైడ్): మిడ్జిల్ మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ నిధుల ద్వారా మంజూరైన ఐమ్యాక్స్ లైట్స్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లైట్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు నరేష్ నాయక్, జిల్లా కార్యదర్శి పోతుల రాజేందర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, ఊరుకొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు శేఖర్, వాసుదేవ్, సీనియర్ నాయకులు నాగేష్, మహేష్, బూత్ అధ్యక్షులు లింగం, నాయకులు నరేష్, బాలు, వడ్డే నవీన్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## 134వ మన్ కీ బాత్

## కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు



మిడ్జిల్ మే 3( లోకల్ గైడ్): మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 134వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సామూహికంగా వీక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రధాని మోదీ దేశ ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ, స్ఫూర్తిదాయక సందేశాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు జనార్ధన్ రెడ్డి రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, జిల్లా కార్యదర్శి పోతుల రాజేందర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శులు శేఖర్, వాసుదేవ్, సీనియర్ నాయకులు నాగేష్, మహేష్, బూత్ అధ్యక్షుడు లింగం, నాయకులు నరేష్, బాలు, వడ్డే నవీన్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లాలో సమస్యలు పరిష్కరించాలి...

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం తెలియజేస్తున్నామని, ఇది క్రమంలో జిల్లాలో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని,నిరుద్యోగ భృతి అమలు చేసి,జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని,అదేవిధంగా రెబ్బెన మండలానికి క్రీడా మైదాన స్థలం కేటాయించాలని కోరారు.మండలంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాలో సౌకర్యాలు కల్పించి కొత్త పుస్తకాలు నిరుద్యోగ యువతకు అందించాలని సూచించారు.ఎస్ పి ఎం కంపెనీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,సాంఘీక సంక్షేమ గురుకు కళాశాల,పాఠశాల భవనం మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రెబ్బెన మండలంలోని గ్రామాలకు మంజూరైన బిటి రోడ్లకు నిధులు విడుదల చేయాలని,జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ముఖ్యంగా మండలంలో క్రీడామైదానం లేక క్రీడాకారులు తమ నైపుణ్యతను కోల్పోతున్నారని,క్రీడామైదానం లేక క్రీడాకారులు వారి నైపుణ్యతను వెలికి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆశీర్వాదా జిల్లాలో రెబ్బెన మండలానికి క్రీడా మైదానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాగజ్నగర్ పట్టణంలో ఉన్న ఎస్ పి ఎం ఫ్యాక్టరీలో జిల్లా వాసులకి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా జిల్లాలో విద్యపై దృష్టి సారించి,వైద్య సౌకర్యాలు కల్పించాలని,ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు చాపిడి శివ,ఉపాధ్యక్షులు చల్లూరి క్రిష్ణ,మండల సహాయ కార్యదర్శి డోంగ్రి గజానంద్ పాల్గొన్నారు.

## జావీద్ సేవలను స్మరించిన కాంగ్రెస్ అగ్రనేతలు



'లోకల్ గైడ్' ఖమ్మం', ఖమ్మం: నగరంలోని వైఎస్సార్ కాలనీ రెడ్ హిల్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జావీద్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీ. హనుమంతరావు, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొన్నారు.సభలో నాయకులు జావీద్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన తీరు యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు.జావీద్ సేవలు కాంగ్రెస్ పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, సంస్థల చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభా స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల ఎమ్మెల్యే.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 2వ విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చేస్తున్న సందర్భంగా సిర్పూర్ కాగజ్ నగర్ లోని క్రాస్ రోడ్డు వద్ద జరగబోయే సభ ఏర్పాట్లను సభ ఇంచార్జి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల



ప్రేమ్ సాగర్ రావు,స్థానిక పోలీస్ అధికారులు నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు.సభ ఏర్పాట్ల పనులను పరిశీలించి,కొతారి గ్రామంలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసే ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు.సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆసిఫాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు సోమవారం జరగబోయే సిఎం సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ముఖ్యంగా ముఖ్యమంత్రి సభకు వచ్చి వెళ్ళేటప్పుడు స్థానిక అధిక పోలీస్ అధికారులు,నాయకులు సూచించే సూచనలు తప్పకుండా పాటించి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్,ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ,ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్,పలు శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ రంగ ఇంటర్మీడియట్

## విద్యను బలోపేతం చేయాలి..

## పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: హరీష్ రావు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 31: ప్రభుత్వ రంగంలో ఇంటర్మీడియట్ విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు మానుకుని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు.సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన సత్యనారాయణ రెడ్డి సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను గతంలో నిర్వీర్యం చేయాలనే కుట్రలు జరిగినప్పటికీ, జూనియర్ లెక్చరర్లు, విద్యావేత్తల పోరాటంతో అది నిలబడిందన్నారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, విద్యావేత్త చుక్కా రామయ్య ప్రవేశపెట్టిన ఇంటర్మీడియట్ విద్యా విధానం వల్లే తెలుగు విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఇంజినీర్లు, శాస్త్రవేత్తలుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో 5,500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించామని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలను అందించే నిర్ణయం తీసుకున్నామని గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందిస్తామని ప్రకటించినప్పటికీ అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆ పథకాలను వెంటనే అమలు చేస్తే ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన, పోటీ పరీక్షల కోచింగ్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.పదవీ విరమణ పొందిన సత్యనారాయణ రెడ్డి సేవలను కొనియాడిన హరీష్ రావు, సిద్దిపేట బాలుర జూనియర్ కళాశాలను రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులతో నడిచే కళాశాలగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర విశేషమన్నారు. ఆయన దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## బిజెపి నాయకులు సంతుగౌడ్ నివాసంలో

## ప్రధాని నరేంద్ర మోదీ మాన్కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): నియోజక వర్గ పరిధిలోని సాయిబాబా నగర్లో బిజెపి సీనియర్ నాయకులు సంతు గౌడ్ నివాసంలో ఆదివారం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ 134 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బూత్ నం 352.353.354.లలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి బిజెపి నాయకులతో వీక్షించారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు జీ. పాండు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బి. నర్సింహ, రమేష్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, రామ రావు, శేఖర్, గురుస్వామి కిరణ్, రాజలింగం రమేష్ యాదవ్ విజయ్ చింటూ రెడ్డి, మహిళలు డివిజన్ నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ను తెలంగాణలో అడ్డుకునే శక్తి ఎవరికీ లేదు..

## జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శివకోటి యాదవ్...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే31(లోకల్ గైడ్ న్యూస్):జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ మాట్లాడుతూ: కొంతమంది వ్యక్తులు మేధావులు,జర్నలిస్టుల ముసుగులో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ పవన్ కళ్యాణ్ పై చేస్తున్న దూషణలను,అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శివకోటి యాదవ్.భారతదేశంలో ఏ ప్రాంతంలో అయిన నివసించే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని విమర్శలు చేస్తున్న బుద్ధి తక్కువ మేధావులు గమనించాలి.ఆంధ్ర ప్రజల కాళ్లకు ముల్లు గుచ్చుకుంటే నా పంటితో తీస్తానన్న తెలంగాణ ఉద్యమనేత కేసిఆర్ స్టేట్మెంట్ ను మనం గుర్తుంచుకోవాలి.రాష్ట్రాలుగా విడిపోదాం ప్రజలుగా కలిసుందాం అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం సాగింది.మాట్లాడే స్వేచ్ఛ అందరికీ ఉంటుంది కానీ ఆ స్వేచ్ఛ ప్రజల మధ్య,ప్రాంతాల మధ్య విద్వేషం ల మారకూడదు.ఆదివారం రోజున జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ నర్సంపేట లోని ఆ పార్టీ కార్యాలయంలో జనసేన ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి ఇటీవల కొంతమంది వ్యక్తులు మేధావులు, జర్నలిస్టుల ముసుగులో పవన్ కళ్యాణ్ ని దూషిస్తున్న తీరును తీవ్రంగా ఖండించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విమర్శలు చేస్తున్నవారు పవన్ కళ్యాణ్ ని తెలంగాణలో అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని ఎందుకంటే మేము కూడా ఈ గడ్డమీద పుట్టిన ఉద్యమస్ఫూర్తిని నింపుకున్న తెలంగాణ బిడ్డలమేనని, తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన వాళ్ళమేనని,తెలంగాణను కోరుకున్న వాళ్ళమే అని తెలిపారు.పవన్ కళ్యాణ్ ని విమర్శించే వాళ్ళు నిజంగా మేధావులు,జర్నలిస్టులు అయితే ఇంత సంస్కారహీనంగా,బాధ్యత రహితంగా మాట్లాడరని,వారికి నిజంగా తెలంగాణ మీద అభిమానం ఉంటే తెలంగాణలో ఉన్న ఎన్నో సమస్యల మీద స్పందించి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించకుండా ఎందుకు నాయకులను నిలదీయడం లేదని ప్రశ్నించారు.కొన్ని పార్టీలకు,నాయకులకు, కొమ్ముకాస్తున్న వ్యక్తులే ఇలా జర్నలిస్టుల,మేధావుల ముసుగులో వారి ఉనికి,గుర్తింపు కోసం పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఒక వర్గానికో, మతానికో, ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదని దేశ ప్రజల మేలుకోరే గొప్ప వ్యక్తి అని తెలిపారు.అలాంటి వ్యక్తి గోటికి సరిపోని అనామకులతో,చిల్లరగా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని దూషిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, వారు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు.అలాగే ఈ కార్యక్రమంలో జనసేన నర్సంపేట ముఖ్య నేతలు గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్,ఎల బోయిన దేవిడ్,రోడ్డ శ్రీకాంత్,గాండ్ల అరుణ్ జనసేన పార్టీ సెక్రటరీ నర్సంపేట,మాదారపు కృష్ణ, రవి, వరుణ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మేకలు మృతి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ఆదివారం కురిసిన అకాల వర్షానికి13వ వార్డు గాంధీనగర్ లోని చిప్ప సురేష్ కు చెందిన మేకలు విద్యుత్ ప్రమాదంలో మరణిం చాయి.విషయం తెలిసిన వెంటనే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ శాఖ అధికారులను తెలిపించి విద్యుత్ సరఫరాను వెంటనే నిలిపి వేయించారు.విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో వెటర్నరీ డాక్టర్ తో మాట్లాడి పంచనామా చేయించారు.బాధితులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో స్పందించి ఎమ్మెల్యే,విద్యుత్ శాఖ,పశువుల డాక్టర్ ను సంప్రదించి సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేసిన ఆయనకు స్థానిక బస్తివాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\